




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 80 | వెల : 4 | బుధవారం 05 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం
# మిగిలిన మంత్రులు

### రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు

**హైదరాబాద్,మార్చి4:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్స రానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయా



లని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగ ంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు
### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు

**హైదరాబాద్,మార్చి4:** తెలం గాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యా ప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదా పు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బా యిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మా యిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు



తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహాణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది.

## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని
### పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ




**జామ్‌నగర్,మార్చి4:** పులి పిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్ని హితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్ల లకు , జిరాఫీలకు ఆహారం అంది ంచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడి యోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక
# జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు

**హైదరాబాద్,మార్చి4:** అం తర్జా తీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలం గాణ మహిళ సమాఖ్యలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సం ఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగ ళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లిం చనుంది.




ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల ్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీఅదదె బస్సులను కేటాయిం చనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణిస్తున్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకట ించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.



### కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు
## హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్,మార్చి4:** భారాస అధి నేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీ ఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవ నెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొ నడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకు ంటే చట్ట ప్రకారం అనర్హుడిగా ప్రకటించవ చ్చన్నారు.



## ఉద్యోగార్థుల వయోపరిమితి పెంపు

**అమరావతి,మార్చి4 :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితిని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు, యూనిఫామ్ ఉద్యోగాలకు వయోప ‌రిమితి రెండేళ్లు పెంచుతూ నిర్ణయం తీస ుకు ంది. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే నియా మ కాలకు వయోపరిమితి పెంపు వర్తిస్తుందని ప్రభు త్వం తెలిపింది. ఏపీపీఎస్సీతో పాటు పలు ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు సైతం ఈ వయోపరిమితి పెంపు వర్తించనుంది.

### ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు
## రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహాం

**న్యూఢిల్లీ,మార్చి4:** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందిం చడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని




పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ
### నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,మార్చి4:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యని ర్వా హక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశి క్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమ యం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాస నం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనిం చాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.



## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు
### స్థలాలు కేటాయించాలంటూ ఛైర్మన్ లేఖలు



**తిరుమల,మార్చి4:** దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితం గా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమ ంత్రులకు లేఖ రాశారు. దేవాల యాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషి స్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజ ధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

# కొనసాగుతున్న గ్రాడ్యుయేట్
# ఎమ్మెల్సీ లెక్కింపు

**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసా గుతోంది. తుది ఫలితం రావడానికి అర్థరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు



ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపు తోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకం



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 4** ములుగుజిల్లా అంతర్జాతీయ మాన వ హక్కుల కమిషన్ అధ్య క్షునిగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం గాం ధీనగర్ గ్రామానికి చెంది న బానోత్ వెంకన్నను జా తీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

## కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద?

### పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించే నేతలు
### గట్టిగానే వార్నింగ్ ఇచ్చేలా మీనాక్షి నటరాజన్ చర్యలు

**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లనన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷–పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతున్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు.

## ఐటీ అధికారులకు 'కొత్త' పవర్స్




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఆదాయపు పన్ను విభాగం అధికారులకు కొత్త అధికారాలు కల్పించనున్నారు. ఇకపై వ్యక్తుల సోషల్‌మీడియా ఖాతాలు, ఇ-మెయిల్స్, ఆన్‌లైన్‌లో చేసిన పెట్టుబడులు, ట్రేడింగ్ అకౌంట్ల వివరాలను సైతం వారు విచారణ నిమిత్తం కోరవచ్చు.

## భవన నిర్మాణదారులకు శుభవార్త



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఏపీలో ఐదంతస్తుల లోపు లేదా 18 మీటర్లలోపు భవన నిర్మాణ అనుమతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం వెల్లడించింది. టౌన్‌ప్లానింగ్ అధికారుల అనుమతి అవసరం లేదని తెలిపింది. రిజిస్టర్డ్ లు, ఇంజినీర్ల సమక్షంలో సరైన పత్రాలు సమర్పించి అఫిడవిట్లు ఇవ్వాలంది. ఈ మేరకు ఏపీడీపీమ్స్ పోర్టల్లో ఆప్షన్ అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

## నాకు ఒక అవకాశం ఇవ్వండి నెల రోజుల్లో డబ్బులు తిరిగి చెల్లిస్తాను



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి సచివాలయం -3 వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసాద్ గత 3 రోజుల క్రితం ఒకటవ తేదీన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకి, పంపిణీ చేయవలసిన 11 లక్షల 12500 రూపాయల పెన్షన్ డబ్బులతో పరారయ్యాడు. దీనితో దాచేపల్లి కమిషనర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తాజాగా వెల్ఫేర్ అసిస్టెంట్ సంపతి లక్ష్మీప్రసాద్ సెల్ఫీ వీడియో ద్వారా తప్పును ఒప్పుకున్నాడు. ఆన్లైన్ బెట్టింగులు వేసి డబ్బులు పోగొట్టుకొని మోసపోయానని తాను చేసిన తప్పుకు రెండు రోజులుగా తమ భార్య పిల్లలు ఏమీ తినలేదని వాపోయాడు. తనకు ఒక నెల రోజులు గడువు ఇస్తే తన తల్లిదండ్రులను అడిగి తిరిగి నగదును చెల్లిస్తానని, మరల ఇటువంటి తప్పు పునరావత్తం కాకుండా చూసుకుంటానని, ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధపడ్డామని, జిల్లా కలెక్టర్, దాచేపల్లి కమిషనర్ వారు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డాడు.

## అక్రమంగా పిడియస్ బియ్యం నిల్వ చేసిన మహిళపై పోలీస్ కేసు నమోదు....



**మిర్యాలగూడ 04 మార్చి,( న్యూస్ 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో మంగళవారం ధీరావత్ సోనీ భర్త కిషన్ కేశవనగర్ కాలనీకి చెందిన మహిళ ఆమె ఇంటి ఆవరణ వరండలో మొత్తం ఆరు తెల్ల బస్తాలలో సుమారుగా మూడు క్వింటాల పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసి ఉండగా వాటిని గుర్తించిన మిర్యాలగూడ పట్టణ రూరల్ పోలీస్ సిబ్బంది ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలియజేయడం జరిగింది.కాగా ఆమెపై గతములో కూడా పిడిఎస్ బియ్యం అక్రమంగా బియ్యం నిల్వ కలిగి ఉన్న కేసు నమోదైనట్లు తెలియజేస్తూ....ఆమె చుట్టు ప్రక్క గ్రామాల్లో రేషన్ లబ్ధిదారుల నుండి అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతూ అక్రమ పద్ధతిలో ఆర్థిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఆర్థిక లాభాలకు పాల్పడుతున్నందున ఆమెపై కేసు నమోదు తోపాటుగా మరలా ఇలాంటి పిడిఎస్ బియ్యం అక్రమ లావాదేవీలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత పోలీస్ సిబ్బంది తెలియజేయడం జరిగింది. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై నిత్యం నిఘా ఉంచబడుతుందని వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

### సి.ఎస్.ఆర్ నిధులు ద్వారా కర్మగార యాజమాన్యం పరిసర గ్రామాలను అభివృద్ధి చేయాలి

**దామరచర్ల 04 మార్చి ( న్యూస్ 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామచర్ల మండలం పలు గ్రామాలలోని కర్మగార యాజమాన్యాలు పరిసర గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆర్ డబ్ల్యూ ఎస్,మిషన్ భగీరథ,ఇరిగేషన్,ఎలక్ట్రికల్ మరియు మున్సిపల్ ఉన్నతాధికారుల సమావేశంలో హాలో అంశాలపై కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ రానున్న



ఈ వేసవి కాలంలో నియోజకవర్గంలో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ఎటువంటి కరెంట్ కోత లేకుండా చర్యలు తగు తీసుకోవాలని సూచించారు. అనంతరం దామరచర్ల మండలంలో ఇండియన్ సిమెంట్ మరియు అంబుజా సిమెంట్ (పెన్నా) యాజమాన్యంతో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీస్ యాజమాన్యంతో పలు అంశాలను మాట్లాడుతూ ఇండియా మరియు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసరాల్లో ఉన్న ప్రతీ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా తగు చూసుకోవాల్సిన బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఉన్నదని దానికి అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పరిసరరాలలో ఉన్న గ్రామాలకు కావాల్సిన విద్య, వైద్యం మౌలిక వసతులు తమ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలకు అందజేయాలని సూచించారు.అలాగే వాడపల్లి,ఇర్కిగూడెం,గణేష్ పాడ్,శూన్య పాడు గ్రామాలలో త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాలలో తమ సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా ఆర్వో వాటర్ పంపిణీ చేయాలని సూచించారు.అనంతరం అధికారులతో కలసి వాడపల్లి మిషన్ భగీరథ ప్లాంట్ సందర్శించి చుట్టుపక్కల గ్రామాలకు నీటి కొరత లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు.అలాగే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ దామరచర్ల మండల రెవెన్యూ కార్యాలయంను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విడదల రజనీపై కేసుకు గవర్నర్ అనుమతి?

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**చిలుకలూరిపేట మాజీ ఎమ్మెల్యే విడదల రజని మంత్రిగా ఉండి చేసి అవినీతి, అక్రమాల విషయంలో చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చట్టబద్ధంగా వ్యవహరిస్తోంది. మాజీ మంత్రి కావడం. పదవిలో ఉన్నప్పుడు చేసిన అక్రమాలపై కేసులు పెట్టడం వల్ల సెక్షన్ 17%ూ% కింద గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే అన్ని ఆధారాలు ఉండటంతో కేసు నమోదుకు ఏసీబీ సీఎస్ అనుమతి తీసుకుంది. ఇప్పుడు గవర్నర్ కు కూడా అనుమతి కోసం లేఖ సమర్పించారు. విడదల రజని పై చేసిన ప్రాథమిక దర్యాప్తు, ఆధారాలను కూడా రాజ్ భవన్‌కు ఏసీబీ సమర్పించినట్లుగా తెలుస్తోంది.విడదల రజని ఎమ్మెల్యేగానే కాదు మంత్రి అయిన తర్వాత చెలరేగిపోయారు. నియోజకవర్గంలో ఎవర్నీ వదలకుండా డబ్బులు వసూలు చేశారు. స్టోన్ క్రషర్ల యజమానుల దగ్గర అయితే కోట్లకు కోట్లు వసూలు చేశారు. ఓ స్టోన్ క్రషర్ యజమానికి యాభై కోట్లు ఫైన్ వేసి ఐదు కోట్లు కడితేనే వ్యాపారం చేయగలరని బెదిరించారు. పోలీసుల్ని పంపి హెచ్చరించారు. చివరికి రెండున్నర కోట్లకు బేరం కుదుర్చున్నారు. ఇలా వందల మంది దగ్గర వసూలు చేయడంతో వైసీపీ ఓడిపోవడంతోటే వారందరూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు అంశాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణలు జరిపి డబ్బులు ఎవరు వసూలు చేశారు. ఎవరి ఖాతాలోకి వెళ్లాయో కూడా తెలుసుకున్నారు. గవర్నర్ అనుమతి రాగానే విడదల రజనిపై ఏసీబీ కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. చిలుకలూరిపేటలో ఆమె చేసిన అక్రమాల కారణంగా ఓడిపోవడం ఖాయమన్న కారణంగా గుంటూరు నుంచి పోటీ చేయించారు. అక్కడా ఆమె అత్యంత ఘోరంగా ఓడిపోయారు. మళ్లీ చిలుకలూరిపేటకు వచ్చి టీడీపీ ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేసి చాలెంజ్‌లు చేసి అంతు చూస్తామంటున్నారు. ఈ క్రమంలో ఆమె చేసిన అక్రమాలపై కేసులు నమోదు కావడం ఖాయంగా కనిపిస్తోంది.



# విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు.ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి.ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ముమ్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి.

# పెళ్లైన ఒక్క రోజుకే ప్రసవించిన వధువు



**ఉత్తరప్రదేశ్ :**సమాజం మారింది.. కట్టుబాట్లు మారాయి. సినిమాల ప్రభావమో.. లేక వ్యసనాలో తెలియదు కానీ.. ఈ మధ్యకాలంలో యువత దారితప్పుతున్నారు. పెళ్లికి ముందే అన్నీ కానిచ్చే స్తున్నారు. దానివల్ల ఎన్నో అనార్థాలు వాటిల్లు తున్నాయి. కడుపుతో ఉన్న ఒక అమ్మాయి ఆ విషయం దాచి వేరే వరుడితో పెళ్లిపీటలు ఎక్కింది. చివరకు పెళ్లైన ఒక్కరోజుకే ఆ విషయం బయటపడడంతో ఆ పెళ్లి పెటాకులైన పరిస్థితి నెలకొంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. పెళ్లైన మరుసటి రోజే వధువు ప్రసవించడంతో కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. ఈ సంఘటన ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. స్థానిక సమాచారం ప్రకారం, ఇటీవల ఓ యువతిని యువకుడితో వివాహం చేశారు. పెళ్లైన మరుసటి రోజే ఆమె తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుండగా కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత, ఆమె తొమ్మిది నెలల గర్భవతి అని వైద్యులు వెల్లడించారు. ఆమెకు డెలివరీ చేశారు. ఒక బాబుకు ఆమె జన్మనిచ్చింది. ఈ ఊహించని పరిణామంతో వరుడు అవాక్కయ్యాడు. కుటుంబసభ్యులు భయాందోళనకు గురయ్యారు. చివరకు, వరుడు తన భార్యను ఆమె తల్లిదండ్రుల ఇంటికి తిరిగి పంపించేశాడు. ఈ సంఘటనపై గ్రామస్తుల మధ్య పెద్ద చర్చ మొదలైంది. ఈ ఘటన నెట్టింట్లో వైరల్ అవ్వడంతో, వివాహ సంబంధ వ్యవస్థలో అవగాహన అవసరమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. పెళ్లికి ముందు పరస్పర నమ్మకాన్ని పెంపొందించుకోవడం, పూర్తి స్థాయిలో ఒకరినొకరు అర్థం చేసుకోవడం ఎంతో అవసరమని పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు.

# బ్రేకింగ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరో టీడీపీ అభ్యర్థి విజయం



**గోదావరి జిల్లా :**ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఘనవిజయం సాధించారు. మంగ ళవారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఏడో రౌండ్ లెక్కింపు ముగిసే సమ యానికి ఆయన విజయానికి అవసరమైన 51 % ఓట్లను పొందారు. దీంతో అధికారులు మరో రౌండ్ లెక్కింపు అవసరం లేకుండానే ఆయనను విజేతగా ప్రకటించారు. అనంతరం ఎన్నికల అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ ఆయనకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.- భారీ మెజారిటీతో విజయంఏడు రౌండ్ల లెక్కింపు పూర్తయ్యే సరికి పేరాబత్తుల రాజశేఖరం మొత్తం 1,12,331 ఓట్లు సాధించారు. ఆయన ప్రధాన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులకు 41,268 ఓట్లు మాత్రమే రావడంతో, కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలిచారు. మొత్తం 1,96,000 ఓట్లు లెక్కించగా, 1,78,422 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. కాగా, 17,578 ఓట్లు చెల్లనివిగా పరిగణించబడ్డాయి. ఇంకా 22, 000 ఓట్ల లెక్కింపు మిగిలి ఉంది. రౌండ్ వారీగా ఓట్ల గణాంకాలుపట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖరం ఘనవిజయం సాధించడం కూటమికి కీలక విజయంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా ఎన్నికైన విషయం తెలిసిందే. ఇ ప్పుడు మరో ఎమ్మెల్సీ సీటు టీడీపీ సొంతం అవడంతో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

# మంత్రి మద్దతన్నాడు.. కానీ ఎమ్మెల్సీ తెలియదన్నాడు



**గుంటూరు:**ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మిశ్రమ ఫలితాలు రావడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గుంటూరు-కృష్ణ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఆలపాటి రాజా రికార్డు మెజారిటీతో గెలవడం ప్రభుత్వానికి ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక్కడ కాపు ఓటర్లు అధికార పార్టీలకు వ్యతిరేకం అవుతు న్నారంటూ ప్రభుత్వ వ్యతిరేక మీడియాలో ప్రచారం జరిగింది కానీ.. ఆలపాటి భారీ మెజారిటీతో గెలిచి అందరినీ సైలెంట్ చేసేశారు. ఐతే ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం ఖాయం అనుకున్న కూటమి ప్రభుత్వానికి అక్కడ షాక్ తగిలింది. ఇక్కడ మొదటి నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ముందంజలో కొనసాగుతూ వచ్చారు. చివరికి ఆయనే ఘనవిజయం సాధించారు. తెలుగుదేశం, జనసేన కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మకి ఓటమి తప్పలేదు. ఐతే ఫలితం వెల్లడి కాగానే మంత్రి అచ్చెన్నాయుడు మీడియా ముందుకు వచ్చి తాము రఘువర్మతో పాటు గాదెకు కూడా మద్దతు ఇచ్చినట్లు ప్రకటించుకున్నారు. వైసీపీ అనుకూల మీడియా ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. ఐతే అచ్చెన్నాయుడు మాటలకు గాదె విలువ లేకుండా చేసేశారు. గెలుపు సంబరాల్లో ఉన్న ఆయన్ని మీడియా వాళ్లు కూటమి ప్రభుత్వ మద్దతు గురించి ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదన్నట్లు మాట్లాడారు. తనకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని.. తనను టీచర్లు గెలిపించారని అన్నారు. టీడీపీ, జనసేన మద్దతు గురించి అచ్చెన్నాయుడి వ్యాఖ్యల గురించి అడిగితే.. ఏమో దాని గురించి నాకు తెలియదు అంటూ ఆయన సమాధానం దాటవేశారు. ఇది కూటమి ప్రభుత్వానికి ఇబ్బందికర పరిణామమే. ఐతే ప్రభుత్వ మద్దతు ఉన్న అభ్యర్థి ఓడిపోయాడంటూ వైసీపీ మరీ సంతోషపడడానికి కూడా అవకాశం లేదు. ఆ పార్టీ పరోక్ష మద్దతు ఉన్న అభ్యర్థి మూడో స్థానానికి పరిమితమై, మరీ తక్కువ ఓట్లు తెచ్చుకున్నారు. కానీ గాదె గెలుపు మాత్రం కూటమి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాంటిదే.

# ఇద్దరు భార్యలతో కలిసి 50 ఏళ్ల వార్షికోత్సవ వేడుక హైదరాబాద్ లో!

**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలో జరిగిన ఒక భారీ వేడుక ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. ప్రత్యేకంగా మాట్లాడుకునేలా చేస్తోంది. ఎందుకుంటే.. ఇలాంటి సీన్లు చాలా రేర్ గా మాత్రమే చూసే పరిస్థితి. తన ఇద్దరు భార్యలతో కలిసి యాభై ఏళ్ల వివాహ వార్షికోత్సవాన్ని వేడుకలా జరుపుకోవటం ఒక ఎత్తు అయితే.. అందుకు మొత్తం కుటుంబ సభ్యులు కలిసి నిర్వహించిన వేడుక ఇస్పెషల్ గా మారింది. బంధాలు.. అనుబంధాల మీద కొత్త సందేహాలు వ్యక్తమవుతూ.. ఇట్టా పెళ్లి చేసుకోవటం.. అలా విడిపోవటం.. లేదంటే మానసిక వేదనతో బలవనర్మణాలకు పాల్పడటం.. కాదంటే.. కొన్ని సందర్భాల్లో వివాహేతర సంబంధాలతో జీవిత భాగస్వామ్యుల్ని చంపేసే దుర్మార్గమైన ప్లాన్లు వేస్తున్న రోజుల్లో.. పెళ్లై 50 ఏళ్లు కలిసి ఉండటం ఒక ఎత్తు అయితే.. ఇద్దరు భార్యలతో జీవించటం మరింత ప్రత్యేకతగా చెప్పాలి.




హైదరాబాద్ శివారులోని గండిపేట మండలం ఒట్టినాగులపల్లికి చెందిన అచ్చయ్య అనే వ్యక్తి యాభై ఏళ్ల క్రితం భారతమ్మను పెళ్లాడారు. కొద్ది రోజులకే ఆమె చెల్లెలు సుమిత్రను వివాహం చేసుకున్నారు. ఇద్దరు భార్యలతో కలిసి ఉండటం చాలా కష్టమంటారు. అందుకు భిన్నంగా ఇద్దరి అనుమతితోనే పెళ్లి చేసుకున్న ఆయన వారితో యాభై ఏళ్లుగా వైవాహిక జీవితాన్ని సాగించటం ఆసక్తికరంగా మారింది. వీరి కుటుంబం విషయానికి వస్తే.. భారతమ్మకు నలుగురు కుమారులు కాగా.. సుమిత్రకు ఇద్దరు కుమారులు.. ఒక కుమార్తె. పిల్లలందరికి పెళ్లిళ్లు చేశారు. బాధ్యతల్ని పూర్తిచేసుకున్నారు. వీరి పెళ్లై యాభై ఏళ్లు అయిన సందర్భంగా కుటుంబ సభ్యులు.. బంధుమిత్రులు.. స్నేహితులను ఆహ్వానించి వేడుకను నిర్వహించారు.

# చంద్రగిరి నడిబొడ్డున పులివర్తి సుధారెడ్డి .. చెవిరెడ్డికి కాల్ చేసి సవాల్

**చిత్తూరు జిల్లా :**చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రాజకీయం వేడెక్కింది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, ప్రస్తుతం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి సవాల్ విసిరారు. గత ఆరు నెలలుగా తన భర్తపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇప్పటికే నాపై అవినీతి ఆరోపణలు చేస్తూ నన్ను కించపరుస్తున్నావు. నిజాయితీగా ఉంటే ఆధారాలతో రా" అని సుధారెడ్డి ఒక వీడియో రిలీజ్ చేసి సవాల్ చేశారు. అందుకు సంబంధించి ఈరోజు ఉదయం 10 గంటలకు చంద్రగిరి క్లాక్ టవర్ దగ్గరికి రావాలని, తన దగ్గర కూడా చెవిరెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తుల వివరాలున్నాయని తెలిపారు.- చెవిరెడ్డి గైర్హాజరు - ప్రశ్నించిన సుధారెడ్డిపట్టుదలతో చెప్పిన సమయానికి పులివర్తి సుధారెడ్డి క్లాక్ టవర్ వద్దకు చేరుకున్నారు. కానీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్కడికి రాలేదు. దీంతో ఆయనకు స్వయంగా ఫోన్ చేసిన సుధారెడ్డి, లంచం ఆరోపణలు చేసినప్పుడు సవాల్‌కు అంగీకరించి ఆధారాలతో రాలేదని ప్రశ్నించారు. అయితే సుధారెడ్డి నాలుగైదు సార్లు కాల్



చేసినా కూడా చెవిరెడ్డి ఫోన్ లిఫ్ట్ చేయకుండా కట్ చేశారు. దీంతో సుధారెడ్డి "సత్యం మా వైపే ఉంది. అందుకే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాలేదు. పులివర్తి నానిని ఎదుర్కోలేక, తన పరువు కాపాడుకోవడానికి తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తున్నారు" అని ఆమె తీవ్ర విమర్శలు చేశారు. అనంతరం చంద్రగిరిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సుధారెడ్డి మాట్లాడుతూ, తాము ప్రజాసేవకే అంకితమయ్యామని, అభివృద్ధి పరమే తమ కుటుంబ లక్ష్యమని పేర్కొన్నారు. అయితే, చెవిరెడ్డి కుటుంబం మాత్రం అవినీతికి కేరాఫ్‌గా మారిందని ఆమె ఆరోపించారు. "చెవిరెడ్డి ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, తుడా ఛైర్మన్‌గా కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారు. ఆయనకు చెందిన అక్రమాస్తుల వివరాలు నా వద్ద ఉన్నాయి. ఈ విషయంపై నేను స్పష్టమైన సవాల్ విసురుతున్నాను. సాయంత్రం వరకు చంద్రగిరి క్లాక్ టవర్ దగ్గర వేచిచూస్తాను. నా మీద అవినీతి ఆరోపణలు చేయాలంటే ఆధారాలతో రాబోండి. కానీ, మీ అక్రమాలు, అవినీతి లిస్ట్ మాత్రం నా వద్ద సిద్ధంగా ఉంది" అని స్పష్టం చేశారు. అలాగే "తుడా ఛైర్మన్‌గా చెవిరెడ్డి చేసిన అవి నీతిపై ఒక్కొక్కటిగా ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి. టీడీపీ నేతలు, కార్యకర్తలపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదు. చెవిరెడ్డి అక్రమాలపై త్వరలోనే ఎన్నికల సంఘానికి అధికారిక ఫిర్యాదు చేస్తాను" అని ఆమె హితవు పలికారు. ఈ ఘటనతో చ ంద్రగిరి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.


# మనుషులా..? రోబోలా..? వారానికి 90 గంటల పనా?



**ఉత్తరప్రదేశ్ :**ఇటీవల భారతదేశంలో ఉద్యోగులు వారానికి ఎక్కువ గంటలు పని చేయాలనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ నాయకులు ఈ దిశగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, దీనిపై రాజకీయం రంగం నుంచి మొదటిసారి సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తీవ్రంగా స్పందించారు.- అఖిలేష్ యాదవ్ స్పందన"వారానికి 90 గంటలు పనిచేయాలని మీరు చెబుతున్నది మనుషుల గురించా? రోబోల గురించా?" అని ప్రశ్నిస్తూ, ఇది సామాన్యుల జీవితాలను ఎంత ప్రభావితం చేస్తుందో వివరించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, కుటుంబంతో సమయం గడపడం, భావోద్వేగాలను పంచుకోవడం ప్రతి వ్యక్తికి అవసరం. కేవలం ఆర్థిక పురోగతి కొద్దిమందికి మాత్రమే లాభాన్ని కలిగిస్తే, సామాన్య ప్రజలకు దాని ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అఖిలేష్ యాదవ్ బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ లక్ష్యం సాధించడంలో అవినీతి ముఖ్యమైన అడ్డంకిగా నిలుస్తుందని తెలిపారు. యువతలోని క్రియేటివిటీ, ఉత్పాదకత దేశాభివృద్ధికి దోహదపడుతుందని, అయితే బీజేపీ పాలనలో ఇది సాధ్యం కాకపోతుందని ఆయన వ్యాఖ్యానించారు.- ప్రముఖ పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలుఇటీవల టెక్ ఇండస్ట్రీతో పాటు ఇతర రంగాల్లోనూ ఎక్కువ గంటలు పని చేయాలనే చర్చ నడుస్తోంది.-ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి భారత యువత వారానికి 70 గంటలు పనిచేయాలని సూచించారు.-ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ 90 గంటలు పనిచేయాలని అభిప్రాయపడ్డారు.- నీతిఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ 80 నుంచి 90 గంటలు పని చేయడం అవసరమని అన్నారు.- ఉద్యోగుల అభిప్రాయాలు..ఈ అభిప్రాయాలకు భిన్నంగా, ఉద్యోగులు మాత్రం దీనికి వ్యతిరేకంగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అధిక పని గంటలు మానసిక ఒత్తిడిని పెంచే ప్రమాదం ఉందని, పని-వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత కష్టమవుతుందని అంటున్నారు. అలాగే, ఎక్కువ పని గంటలు క్రియేటివిటీని తగ్గించడమే కాకుండా, ఆరోగ్య సమస్యలను కూడా తెచ్చిపెట్టే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారానికి 90 గంటలు పని చేయాలని సూచించడంపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, దీనివల్ల ఉద్యోగుల జీవన ప్రమాణాలు ఎలా మారతాయో, మానసిక, శారీరక ఆరోగ్యంపై ఏమేరకు ప్రభావం చూపుతుందో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల హక్కులు, వారి ఆరోగ్యం, జీవిత నాణ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్చను ముందుకు తీసుకెళ్లడం సమాజానికే మేలని నిపుణులు సూచిస్తున్నారు.

# లోన్ తీసుకునే మహిళలు క్రెడిట్ స్కోర్ విషయంలో పక్కాగా ఉంటారట

**హైదరాబాద్ :**చాలా విషయాల్లో మహిళలు చాలా పక్కాగా ఉంటారన్న మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. ఆఫీసుల్లో మగ ఉద్యోగులతో పోలిస్తే.. మహిళా ఉద్యోగుల పని తీరు.. వారి ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంటారు. మగాళ్ల మాదిరి లోన్ తీసుకొని క్రెడిట్ స్కోర్ గురించి పట్టని తీరుకు భిన్నంగా రుణాలు తీసుకున్న మహిళల వైఖరి వేరుగా ఉంటుందని చెబుతున్నారు. వీరు తమ క్రెడిట్ స్కోర్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉంటారని చెబుతున్నారు. ట్రాన్స్ యూనియన్ సిబిల్.. నీతి ఆయోగ్ లో వుమెన్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్లాట్ ఫామ్.. మైక్రో సేవ్ కన్సల్టింగ్ సంయుక్తంగా చేసిన నివేదిక ఆసక్తికర అంశాల్ని వెల్లడించింది. చిన్న పట్టణాలు.. గ్రామీణ ప్రాంతాల్లోనిమహిళలు రుణాలని ఎక్కువగా తీసుకుంటున్నా.. తిరిగి చెల్లింపు విషయంలో వారు వ్యవహరించే తీరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారు జాగ్రత్తగా వ్యవహరించటం వల్ల క్రెడిట్




స్కోర్ బాగుంటుందని చెబుతన్నారు. మిళలు తీసుకుంటున్న రుణాల్లో అధిక భాగం వ్యాపారం కంటే వినియోగ అవసరాలు తీర్చుకోవటానికే ఉపయోగిస్తున్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. గడిచిన ఐదేళ్లలో లోన్ తీసుకునే మహిళల సంఖ్య పెరిగింది. అయినప్పటికీ తిరిగి చెల్లింపుల విషయంలో వారు పక్కాగా ఉంటారని నివేదిక పేర్కొంది. మహిళలు తీసుకునే రుణాల్లో ఎక్కువగా వ్యక్తిగత రుణాలు.. మన్నికైన వస్తువుల్ని కొనుగోలు చేసేందుకు.. ఇంటిని కొనేందుకు రుణాలు తీసుకునే వారు 42 శాతంగా ఉంటారని.. వ్యాపారం కోసం రుణాలు తీసుకునే మహిళలు 3 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బంగారాన్ని తనఖా పెట్టి రుణాలు తీసుకునే వారు 38 శాతంగా ఉన్నారని రిపోర్టు వెల్లడించింది. వ్యాపారాల కోసం రునాలు తీసుకునే వారు 2019తో పోలిస్తే 4.6 రెట్లు పెరిగినట్లుగా పేర్కొన్నారు. 2024 డిసెంబరు నాటికి దేశంలో 2.7 కోట్ల మంది మహిళలు తాము తీసుకున్న రుణాల చెల్లింపు అంశాన్ని పరిశీలించి.. ఈ రిపోర్టు తయారు చేశారు. క్రెడిట్ స్కోర్ విషయంలో వారు జాగ్రత్తగా ఉంటారని.. సకాలంలో చెల్లింపులు జరుపుతారని పేర్కొంది. క్రెడిట్ స్కోర్ ను సొంతంగా పర్యవేక్షించుకునే మహిళల వాటా అంతకంతకూ పెరుగుతోంది.

# సర్పంచ్ హత్య కేసులో ఆరోపణలు... మంత్రి రాజీనామా!



**మహారాష్ట్ర :**ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాకుండానే మహారాష్ట్రలోని మహా యుతి కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. ఇప్పటికే భాగస్వామ్య పార్టీ శివసేన (శిందే) అధినేత, మాజీ సీఎం, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే తన నిరసన గళం వినిస్తున్నారు. మరో భాగస్వామ్య పార్టీ ఎన్సీపీ (అజిత్ పవార్)కి చెందిన యువ నాయకుడు, మంత్రిగా ఉన్న ధనుంజయ్ ముండే ప్రధాన అనుచరుడు ఓ సర్పంచ్ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటుండడం కలకలం రేపుతోంది. 49 ఏళ్ల ధనుంజయ్ ముండే ఎవరో కాదు.. బీజేపీలో పెద్ద నాయకుడిగా పేరు తెచ్చుకుని.. ఒకవేళ జీవించి ఉంటే ఇప్పుడు సీఎం అయ్యే దివంగత గోపీనాథ్ ముండేకు సోదరుడి కుమారుడు. అయితే, ధనుంజయ్ 2013లోనే ఎన్సీపీలో చేరారు. గోపీనాథ్ ముండే కుమార్తె పంకజ బీజేపీ తరపున మంత్రిగా కేబినెట్ లో ఉండడం గమనార్హం.

బీడ్ జిల్లాలోని పరిల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న ధనుంజయ్.. తాజాగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ధనంజయ్ ముండే మంత్రిగా వైదొలగారు. సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశాలతో రాజీనామా సమర్పించారు. ధనుంజయ్ ముండే ప్రధాన అనుచరుడైన వాల్మీకి కరాద్ మసాజోగ్ గ్రామ సర్పంచ్ సంతోష్ దేశ్ ముఖ్ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. సర్పంచ్ హత్య జరిగింది డిసెంబరులో. అంటే మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే అన్నమాట. అప్పటినుంచే పౌర సరఫరాలు, ఆహార శాఖ మంత్రిగా ఉన్న ధనుంజయ్ ముండేను ఆరోపణలు చుట్టుముట్టాయి. మహారాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే మహాయుతిలో పొత్తుల పంచాయితీ నడుస్తోంది. ఇలాంటి సమయంలో మంత్రిపై సర్పంచ్ హత్య ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. అందుకనే సీఎం ఫడణవీస్ మంత్రి ధనుజంయ్ ముండే రాజీనామా కోరారు. ఆయన రాజీనామా సమర్పించగా గవర్నర్ రాధాక్రిష్ణన్ ఆమోదించారు.

ఎన్సీపీ (అజిత్ పవార్) అధినేత అజిత్ పవార్ ను సంప్రదించిన మీదటనే ధనుంజయ్ ముండే రాజీనామాను సీఎం కోరినట్లు తెలుస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# "ఎమ్మెల్సీ కొమరయ్య".. ఈయన రికార్డులేంటో తెలుసా..?



**పెద్దపల్లి జిల్లా :**తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలన ఫలితం వచ్చింది. ఉత్తర తెలంగాణ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ నియోజ కవ ర్గంలో బీజేపీ మద్దతు పలికిన అభ్యర్థి మల్క కొమరయ్య ఘన విజయం సాధించారు. ఉమ్మడి నల్లగొండ-వరంగల్-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి నెగ్గారు. అయితే, వీరిద్దరూ సిటింగ్ అభ్యర్థులపైనే గెలిచినా మల్క కొమరయ్య గెలుపే ప్రత్యేకంగా నిలిచింది. ఈ రెండు స్థానాలతో పాటు ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగింది. బీజేపీ బలపరిచిన అభ్యర్థులు మూడు స్థానాల్లో బరిలో దిగారు. కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలోనే పోటీ చేసింది. మల్క కొమరయ్య పీఆర్టీయూ(టీఎస్) అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిపై 5,777 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. తొలి ప్రాధాన్య ఓట్లతోనే సిటింగ్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డిపై ఆయన విజయం సాధించారు. రఘోత్తంరెడ్డి 428 ఓట్లు మాత్రమే సాధించారు. పోలైన ఓట్లలో 50 శాతానికి మించి (12,074) ఓట్లు విజేతకు రావాల్సి ఉండగా కొమరయ్యకు 12,959 వచ్చాయి. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలో పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుపొందారు. యూటీఎఫ్ సిటింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రెండో స్థానంలో వచ్చారు. ఎవరీ కొమరయ్య..??టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయం కీలక పరిణామం అనే చెప్పాలి. 1959లో జన్మించిన కొమరయ్య హైదరాబాద్ లో ప్రముఖ విద్యావేత్త. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి విద్యాసంస్థల అధినేత. పెద్దపల్లి జిల్లా బంధంపల్లిలో జన్మించిన కొమరయ్య ఇంజనీరింగ్ చదివారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ఉద్దేశం స్కూళ్లు స్థాపించారు. గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కొమరయ్య మల్కాజిగిరి బీజేపీ టికెట్ ను ఆశించారు. కానీ, ఈటల రాజేందర్ కు దక్కింది. అయినా పార్టీ పట్ల అంకితభావంతో ఉన్న కొమరయ్యను ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి గుర్తించారు. మరోవైపు కొమరయ్య గెలుపునకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కొమరయ్యకు ఆర్ఎస్ఎస్ తో మంచి సంబంధాలు ఉండడం కలిసొచ్చింది. ఆర్థికంగా బలవంతుడైన కొమరయ్యకు బీజేపీలో మున్ముందు మంచి ప్రాధాన్యం దక్కుతుందనే మాట వినిపిస్తోంది.

# ఏపీలోనే అత్యంత పేదరిక జిల్లా ఇదీ!

**కర్నూలు:**ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూలు జిల్లా అత్యంత పేదరికాన్ని ఎదుర్కొంటున్న జిల్లాగా సోషియో-ఎకనామిక్ సర్వేలో వెల్లడైంది. ఈ సర్వే ప్రకారం జిల్లాలో 42 శాతం మంది ప్రజలు పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నట్లు గుర్తించారు. ఆర్థిక, సామాజిక పరిస్థితుల ప్రభావంతో ఈ జిల్లా రాష్ట్రంలోనే అత్యధిక పేదరికాన్ని ఎదుర్కొంటున్నదని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ఇది ఒక ముఖ్యమైన ఆందోళన కలిగించే అంశంగా మారింది. -పేదరికానికి ప్రధాన కారణాలు కర్నూలు జిల్లా వెనుకబాటు వెనుక అనేక కారణాలు ఉన్నట్లు సర్వే చెబుతోంది. ముఖ్యంగా: 1. అభివృద్ధి అవకాశాల లోపం 2. ఉపాధి అవకాశాల కొరత 3. తక్కువ ఆదాయ వనరులు
4. వ్యవసాయ ఆధారిత జీవన విధానం 5. పరిశ్రమలు, వాణిజ్య రంగాల అభివృద్ధి తక్కువగా ఉండటంఈ కారణాల వల్ల జిల్లాలో పేదరిక స్థాయి అధికంగా ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.- పేదరికం తక్కువగా ఉన్న జిల్లాలుఈ సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమగోదావరి జిల్లా అత్యంత తక్కువ పేదరికం ఉన్న ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఆ తర్వాత కడప, గుంటూరు, కృష్ణ జిల్లాలు పేదరికం తక్కువగా ఉన్న జిల్లాలుగా నిలిచాయి. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు




ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పేదరికం తక్కువగా ఉండటాన్ని పరిశీలకులు విశ్లేషించారు. పరిశ్రమలు, వ్యవసాయం, వ్యాపార అవకాశాలు మెరుగ్గా ఉండే జిల్లాల్లో పేదరికం తక్కువగా ఉండగా, కర్నూలు వంటి వెనుకబడిన జిల్లాల్లో పరిస్థితి భిన్నంగా ఉందని నివేదిక పేర్కొంది.- ఇతర వెనుకబడిన జిల్లాలుకర్నూలుతో పాటు చిత్తూరు, శ్రీకాకుళం, నెల్లూరు, అనంతపురం, తూర్పుగోదావరి, ప్రకాశం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలు కూడా అధిక పేదరిక స్థాయిలో ఉన్నాయని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా గిరిజనులు నివసించే ప్రాంతాల్లో పేదరికం తీవ్రంగా ఉందని పేర్కొంది. అభివృద్ధి అవకాశాల లోపం, ఉపాధి దెబ్బతినడం, తక్కువ ఆదాయ వనరులు ఈ జిల్లాల్లో పేదరికాన్ని పెంచుతున్నాయి.-ప్రభుత్వ చర్యలు అవసరంఈ నివేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకునేలా చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో "విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఆరోగ్య సంరక్షణ సేవలను పెంచడం, ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేయడం, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం" వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తేనే పేదరికాన్ని తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం దుతున్నారు. కర్నూలు జిల్లా పేదరిక సమస్య ప్రభుత్వ అధికారుల దృష్టికి రావడం ముఖ్యమైన పరిణామం. అభివృద్ధికి మార్గదర్శకం రూపొందించేందుకు ఇది సరైన సమయం. దీని కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల కలయిక, ప్రజల భాగస్వామ్యం అవసరం. సక్రమమైన ప్రణాళికలు, అమలులో పకడ్బందీతో పేదరికాన్ని తగ్గించవచ్చు.

# కొన్ని కోరికలు తీరవు.. అసెంబ్లీలో రఘురామ మాట విన్నారా?



**అమరావతి:**ఆసక్తికర వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంటారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణరాజు. అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయాన్ని కూటమి సొంతం చేసుకున్న సందర్భంగా చాలామంది మాట్లాడుకున్న ఒక అంశం.. ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామ క్రిష్ణరాజుకు ఎలాంటి పదవిని అప్పగిస్తారు? అని. కొందరు మంత్రి అనుకుంటే.. మరికొందరు స్పీకర్ అన్న వాదనను వినిపించారు. మొత్తంగా.. ఆయనకు డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించారు చంద్రబాబు. ఆయన సభాధ్యక్ష స్థానంలో ఉన్న సందర్భంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభలో ఉంటే ఎలా ఉంటుందన్నది అందరికి ఎంతో ఆసక్తి కలిగించిన అంశం. అదే విషయాన్ని రఘురామ కూడా కొన్ని సందర్భాల్లో చెప్పారు. అయితే.. ఆయన కోరుకున్నట్లుగా జరగని పరిస్థితి. ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే సభకు హాజరు కామన్న వాదనను తెర మీదకు తీసుకురావటం.. తర్వాత జరుగుతున్న పరిణామాలు తెలిసిందే. ఈ మధ్యనే అసెంబ్లీకి హాజరైన ఆయన కేవలం పదకొండు నిమిషాలు మాత్రమే ఉండటం.. దీనిపై భారీ చర్చ జరిగింది. అయితే.. తాను కోరుకున్నట్లుగా సభలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూడటం ద్వారా తన కోరిక తీరినట్లుగా రఘురామ పేర్కొన్నారు. తాజాగా బడ్జెట్ పై చర్చ సందర్భంగా ఏపీ అసెంబ్లీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు నోటి నుంచి ఆసక్తికర వ్యాఖ్య వచ్చింది. వైసీపీ సభ్యులు సభకు హాజరు కావటం లేదని.. వారు హాజరవ్వాలని తాను కోరుకున్నట్లుగా పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తననుచావు వరకు తీసుకెళ్లారన్న ఆయన.. అసెంబ్లీకి వైసీపీ సభ్యులురావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పీకర్ స్థానంలో కూర్చున్న డిప్యూటీ స్పీకర్ రఘురామ స్పందించారు. 'కొన్ని కోరికలు తీరవు' అంటూ తన మనసులోని మాటను చెప్పేశారు. మొత్తంగా తాను సభాధ్యక్ష స్థానంలో ఉన్న వేళలో వైసీపీ అధినేత.. సభ్యులు అసెంబ్లీకి హాజరవ్వాలని తానెంత బలంగా అనుకుంటున్న విషయాన్ని రఘురామ మరోసారి చెప్పకనే చెప్పేశారని చెప్పాలి. ఇదిలా ఉండగా.. బడ్జెట్ పై చర్చ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి ఇంగ్లిషులో ప్రసంగించారు. దీంతో డిప్యూటీ స్పీకర్ హోదాలో రఘురామ స్పందించారు. తెలుగులో మాట్లాడితే బాగుంటుందన్న ఆయన.. 'ఇదే విషయాన్ని కొందరు సభ్యులు సూచిస్తున్నారు.

# ప్రయాణీకులకు గుడ్ న్యూస్ చెప్పిన రైల్వే శాఖ

**సికింద్రాబాద్ :**ప్రయాణీలకు దక్షిణ మధ్య రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు సమావేశం నిర్వహించారు. భద్రత, సమయపాలన లోడింగ్ రైల్వేలకు మూడు కీలక అంశాలను భద్రతా సమీక్ష సమావేశంలో చర్చించామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ పేర్కొన్నారు .దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ రాబోయే వేసవి కాలం ,రైలు కార్యకలాపాల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు , నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి. ఆర్. ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షాసమావేశంలో పాల్గొన్నారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా స్టేషన్లు, రైళ్లు ,రైల్వే కాలనీలలో తగినంత నీటి వసతులు ఉండేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని శ్రీ అరుణ్ కుమార్ జైన్ అన్ని విభాగాలకు సూచించారు. వేసవిలో రైల్వే ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి అగ్నిమాపక భద్రతా ఆడిట్‌లు, పరికరాల



నిర్వహణ మొదలైన అన్ని అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలను పాటించాలని ఆయన ఆదేశించారు. స్టేషన్లు మరియు రైళ్లలో ఏసీలు మరియు వాటర్ కూలర్ల నిర్వహణను సమీక్షించాలని, ఏవైనా చిన్న చిన్న లోపాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన సూచించారు. "గుడ్ న్యూస్..భారత్ నుంచి ఆదేశానికి త్వరలో కొత్త రైలు..!!"జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల నిర్వహణ సజావుగా నడపడంపై వివరణాత్మక సమీక్ష కూడా నిర్వహించారు. భద్రత, సమయపాలన మరియు లోడింగ్ అనేవి భారతీయ రైల్వేలకు మూడు ముఖ్యమైన అంశాలని, వీటిని సజావుగా కొనసాగించడానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. రైలు కార్యకలాపాల సమయపాలనను మరింత మెరుగుపరచడానికి అన్ని విధాలా చర్యలు చేపట్టాలని ఆయన అన్ని విభాగాలను ఆదేశించారు. జోన్ అంతటా నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల స్థితిని జనరల్ మేనేజర్ సమీక్షించారు. రైళ్లు సజావుగా నడిచేలా అన్ని మార్గదర్శకాలను పాటించాలని మరియు అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు లేదా అసురక్షిత పరిస్థితులను నివారించడానికి క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించడానికి క్రమం తప్పకుండా భద్రతా డ్రైవ్‌లను కొనసాగించాలని ఆయన అధికారులకు తెలియజేశారు.

# మాజీ మంత్రి విడుదల రజినీకి బిగుస్తున్న ఏసీబీ ఉచ్చు!




**పల్నాడు జిల్లా :**వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాపై అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి రూ. 2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్టు వీరిపై ఆరో పణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాషువాపై విచారణ చేపట్టేందుకు ఏసీబీ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనుమతి పొందింది. ఇక విడదల రజినిపై విచారణకు గవర్నర్ అనుమతిని కోరుతూ లేఖ పంపగా, ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉంది. అనుమతి లభించిన వెంటనే అధికారికంగా కేసు నమోదు చేయనున్నారు.- రూ. 2.20 కోట్ల అక్రమ వసూళ్ల ఆరోపణలుశ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఫిర్యాదులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం దర్యాప్తు నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక అందించింది. నివేదిక ప్రకారం.. రూ. 5 కోట్లు డిమాండ్ చేసి, అందులో రూ. 2.20 కోట్లు వసూలు చేసినట్టు తేలింది. అందులో రూ. 2 కోట్లు మాజీ మంత్రి విడదల రజినికి, రూ. 10 లక్షలు ఐపీఎస్ అధికారి జాషువాకు, మిగిలిన రూ. 10 లక్షలు రజినికి చెందిన వ్యక్తిగత సహాయకుడికి వెళ్లినట్టు ఏసీబీ విచారణలో వివరాలు బయటపడ్డాయి. ఈ ఆధారాలపై ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించగా, అధికారులు కేసు నమోదు కోసం అవసరమైన అనుమతులను తీసుకుంటున్నారు. త్వరలోనే అధికారికంగా విచారణ ప్రారంభం కానుంది.

# మద్యం తాగి వేధించిన డ్రైవర్.. చెప్పుతో కొట్టిన మాజీ సీఎం కుమార్తె



**అస్సాం:**ఈశాన్య రాష్ట్రంలో ఆయన అత్యంత చిన్న వయసులో రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదిగారు.. విద్యార్థి రాజకీయాల నుంచి ముఖ్యమంత్రి అయ్యారు.. సొంతంగా పార్టీని స్థాపించి ఓ దశలో జాతీయ రాజకీయాల్లోనూ ప్రము ఖుడిగా నిలిచారు. మూడు, నాలుగు దశాబ్దాల కిందట ఆయన ఓ సంచలనం.. ఇప్పుడు కనీసం శాసనసభ్యుడిగా కూడా లేరు.. కానీ, ప్రభుత్వం మాత్రం ఎమ్మెల్యేల క్వార్టర్స్ ను వాడుకునేందుకు అనుమతిచ్చింది. అస్సాం మాజీ సీఎం ప్రఫుల్ల కుమార్ మహంత గురించి ఇదంతా. అసోం గణ పరిషత్ (ఏజీపీ) పార్టీతో దేశ రాజకీయాల్లో ప్రఫుల్ల చాలా పాపులర్. రాజకీయంగా ప్రస్తుతం ఆయన వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా సీఎం హిమంత బిశ్వ శర్మ హవా మొదలయ్యాక ప్రఫుల్ల పలుకుబడి తగ్గింది. తాజాగా డ్రైవర్ మద్యం మత్తులో దూషించాడంటూ మహంత కుమార్తె తమ డ్రైవర్‌పైనే విరుచుకుపడ్డారు. అంతేకాక అతడిని చెప్పుతో కొట్టారు. ఇదంతా ఎమ్మెల్యే క్వార్టర్లలోనే జరిగింది. ఈ మేరకు వీడియో వైరల్ గా మారింది. తమ వద్ద చాలాకాలంగా పనిచేస్తున్న ఈ డ్రైవర్ నిత్యం మద్యం తాగి దుర్భాషలాడుతూ, వేధిస్తున్నాడని ప్రఫుల్ల కుమార్తె చెప్పారు. అతడికి ఉన్న ఆరోగ్య సమస్య కారణంగా అలా ప్రవర్తిస్తున్నాడని.. ఓపిక పట్టామని, ఎన్నిసార్లు చెప్పినా ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. ఇంట్లో ఉండగా తలుపును గట్టిగా బాదుతూ.. బయటకు రమ్మని దూషించాడని అందుకే చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పానని పేర్కొన్నారు.

# పాడు పేదరికం ఎంత పని చేసింది? అయ్యో అనిపించే విషాదం



**నేపాల్ :**పెళ్లికి వెళ్లకున్నా చావుకు మాత్రం పక్కాగా వెళ్లాలన్న సామెత తెలుగు రాష్ట్రాల్లో వినిపిస్తూ ఉంటుంది. ఈ పాత సామెత మానవీయ బంధాల ప్రాధాన్యతను చెప్పకనే చెప్పేస్తుంది. కానీ.. పాడు పేదరికం అలాంటి అవకాశం లేకుండా చేస్తూ ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటి పెద్ద చనిపోతే.. అల్లంత దూరాన ఉన్న భార్య.. పిల్లలు కడచూపునకు నోచుకోని దైన్యం గురించి తెలిస్తే.. కన్నీళ్లు ఆగవు. చివరకు మరో మార్గం లేక అంత్యక్రియల్ని వీడియోకాల్ లో చూడాల్సిన దుస్థితి. నేపాల్ కు చెందిన 34 ఏళ్ల ప్రేమ్ రావల్ కూకట్ పల్లికి వచ్చి హౌస్ కీపింగ్ చేస్తుంటాడు. అతడికి భార్య యశోదా.. ముగ్గురు కుమార్తెలు.. కుమారుడితో కలిసి కేపీహెచ్ బీ కాలనీ నాలుగో ఫేజ్ లో ఉంటాడు. నెల రోజుల క్రితం యశోదా పిల్లలతో కలిసి నేపాల్ కు వెళ్లగా ప్రేమ్ మాత్రం స్నేహితుడితో ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబ సమస్యలతో శుక్రవారం రాత్రి సూసైడ్ చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకోవటానికి ముందు తాను చనిపోతున్నట్లుగా పెద్ద కుమార్తెకు ఫోన్ చేసి చెప్పాడు. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కుటుంబ సభ్యులు నేపాల్ నుంచి హైదరాబాద్ కు రాలేని పరిస్థితి. అదే సమయంలో మృతదేహాన్ని తీసుకెళ్లలేని దుస్థితి. ఈ నేపథ్యంలో రాజస్థాన్ లో ఉన్న ప్రేమ్ అన్నయ్య వచ్చి కేపీహెచ్ బీలోని ఏడో ఫేజ్ శ్మశానవాటికలోనే దహన సంస్కారాలు నిర్వహించారు. అంతిమ సంస్కారాల్ని వాట్సప్ వీడియోకాల్ లో కుటుంబ సభ్యులకు చూపించగా.. కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆస్తికల్ని సేకరించి తమ ఊరుకు బయలుదేరి.. మిగిలిన కార్యక్రమాల్ని చేస్తామన్న మాటలు విన్నంతనే అప్రయత్నంగా కంటతడి వచ్చేస్తున్న పరిస్థితి.

# తెలంగాణలో వివాహితలకు తీపి కబురు.. 14 వేల అంగన్‌వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్



కాంగ్రెస్ సర్కారు తెలంగాణలోని వివాహిత మహిళలకు తీపి కబురు ప్రకటించింది. మహిళా దినోత్సవం సందర్భంగా 14,236 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. దీంతో ప్రభుత్వంపై సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని.. తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమాలను వెల్లడించారు. ఆ రోజు లక్ష మందితో సభ నిర్వహిస్తామని సీతక్క తెలిపారు. ఇదే రోజు 14,236 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని ఆమె వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు కనీసం ఇంటర్ పాసై ఉండాలన్న నిబంధన ఈసారి ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. మొత్తం పోస్టుల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. అలాగే ఈ పోస్టులకు 18 నుంచి 35 ఏళ్లు నిండిన వివాహిత మహిళలు మాత్రమే అర్హులని వివరించారు. నోటిఫికేషన్ వచ్చాక ఆసక్తి కలిగిన వివాహిత మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పలు రాష్ట్రాల్లో చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు మంత్రి సీతక్క. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తోందని మంత్రి చెప్పారు.
మాట ఇస్తే చేసి తీరుతామని సీతక్క గుర్తు చేశారు.

## అదనపు కట్నం వేధింపులకు నవ వధువు ఆత్మహత్య..



**వికారాబాద్ జిల్లా :**పెళ్లి జరిగి ముచ్చటగా మూడు నాళ్ళు గడిచాయో లేదో నవ వధువు ఉరేసుకొని మరణించిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన కమలాపురం దేవిక పూణెలో ఎంబీఏ పూర్తి చేసి హైదరాబాద్ లోని ఓ కంపెనీలో సాఫ్ట్?వేర్ ఉద్యోగం చేస్తుంది. ఆమె వయస్సు ప్రస్తుతం 25 సంవత్సరాలు. ఈ క్రమంలోనే మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీశ్ చంద్ర ఆమెతో కలిసి అదే సంస్థలో పనిచేస్తున్నాడు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఇరువైపుల పెద్దలను ఒప్పించి గతేడాది ఆగస్టు 23న గోవాలో వివాహం చేసుకున్నారు.ఇక వివాహం తర్వాత ప్రశాంతి హిల్స్ లోని ఓ అపార్ట్?మెంట్?లో కాపురం పెట్టారు ఈ కొత్త జంట. అయితే పెళ్లి అయిన కొద్దిరోజులకే భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో దేవిక, సతీశ్ ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకుంది. మరునాడు కూడా తలుపులు తీయకపోవడంతో బద్దలుకొట్టి చూడగా, ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది.తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!!స్థానికుల సమాచారంతో రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే దేవిక మృతి పట్ల ఆమె కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కట్నం కోసం శరత్ తమ కూతురు దేవికను వేధించేవాడని దేవికా తల్లి ఆరోపిస్తున్నారు. 5 లక్షల కట్నం 15 తులాల బంగారం ఇచ్చిన కూడా అదనపు కట్నం కోసం వేధించడంతో మానసికంగా కృంగిపోయి దేవిక ఆత్మహత్యకు పాల్పడి నట్లుఎ ~పోతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కిరణ్ రాయల్ తో లక్ష్మీరెడ్డి రాజీ ఫుల్ యూటర్న్-ఇరికించింది ఆయనే ?



**తిరుపతి :**తిరుపతికి చెందిన జనసేన నేత, పార్టీ ఇన్ ఛార్జ్ కూడా అయిన కిరణ్ రాయల్ పై రెండు నెలల క్రితం తీవ్ర ఆరోపణలు వచ్చాయి. లక్ష్మీ రెడ్డి అనే మహిళతో ఆయన సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు బాధిత మహిళ మీడియా ముందుకు వచ్చి తీవ్ర ఆరోపణలు చేశారు. కిరణ్ రాయల్ తన వద్ద డబ్బు తీసుకుని, తనను వాడుకుని వదిలేశారంటూ ఆరోపించారు. ఆ తర్వాత చెక్ బౌన్స్ కేసులో జైపూర్ కేసులు ఆమెను అరెస్టు చేసినా బెయిల్ పై బయటికి వచ్చి కిరణ రాయల్ తో లావాదేవీల ఆధారాలు బయటపెట్టారు. ఇవాళ అనూహ్యంగా లక్ష్మీరెడ్డి యూటర్న్ తీసుకున్నారు.తిరుపతిలో హఠాత్తుగా ప్రెస్ మీట్ పెట్టిన లక్ష్మీరెడ్డి.. కిరణ్ రాయల్ తో వివాదాన్ని రాజీ చేసుకున్నట్లు ప్రకటించారు. కిరణ్ రాయల్ తో ఆర్థిక లావాదేవీలు సర్దుబాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. తన కుటుంబ సమస్యల వల్లే బయటకు వచ్చాను, కానీ రాజకీయ పార్టీలు తనను వాడుకున్నాయని ఆరోపించారు. రెండు పార్టీల వాళ్ళు ట్రోల్స్ చేసుకున్నారన్నారు. తన సమస్యను వేరే వాళ్లు రాజకీయం కోసం వాడుకున్నారని, దీంతో తనకు సంబంధం లేదన్నారు.ఒక్క వీడియో తప్ప మిగతావి తాను విడుదల చేయలేదని లక్ష్మీరెడ్డి తెలిపారు. కొన్ని పాత వీడియోలు బయటకు వచ్చాయని, జనసేన పార్టీ నేతలే డబ్బులు ఇప్పి స్తామని తన దగ్గర వీడియోలు తీసుకున్నారని ఆరోపించారు. వారి నుంచే ఇవి బయటకు వచ్చా యన్నారు. వీడియోల్లో ఏం మార్పులు చేసి బయటకు వదిలారో తనకు తెలియదన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు హస్తం ఇందులో ఉందన్నారు. వీటితో తనకు సంబంధం లేదన్నారు. పార్టీల పరంగా ఉన్న విబేధాల్లోకి తనను లాగారన్నారు.తనకు చాలా డ్యామేజ్ జరిగిందన్నారు.

## కరెంటు ఛార్జీల పెంపు..! మండలిలో సర్కార్ క్లారిటీ



**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీల్ని తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ తర్వాత వాటిని తగ్గించకపోగా పెంచుతూ పోతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ శాసన మండలిలో ఇదే అంశంపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని నిలదీశారు. పెంచిన కరెంటు ఛార్జీల్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి వారికి సమాధానం ఇచ్చారు.ఇవాళ శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో కరెంటు ఛార్జీల పెంపుపై ప్రభుత్వాన్ని వైసీపీ ఎమ్మెల్సీలు నిలదీశారు.సర్దుబాటు ఛార్జీల పేరుతో 15 వేల కోట్ల భారం మోపారని ఆరోపించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇలాగే 20 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీలు విధించి వెళ్లిపోతే వైసీపీ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రేట్లు పెంచకుండా ట్రూఅప్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ దిశ యాప్ స్థానంలో కూటమి కొత్త యాప్ ఇదే..!



**హైదరాబాద్ :**ఏపీలో మహిళల భద్రతకోసమంటూ గత వైసీపీ ప్రభుత్వం దిశ యాప్ ను తీసుకొచ్చింది. భారీ ఎత్తున మహిళలతో పాటు పురుషులతోనూ ఈ యాప్ ను డౌన్ లోడ్ చేయించారన్న విమర్శలు కూడా ఎదుర్కొంది. అయితే అంతే స్థాయిలో మహిళల్ని వేధింపుల నుంచి కాపాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్ లో జరిగిన దిశ ఘటన తర్వాత అప్పట్లో వైఎస్ జగన్ తెచ్చిన ఈ యాప్ ను పక్కనబెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు మండలిలో హోంమంత్రి ప్రకటన చేశారు.వైసీపీ దిశ యాప్ స్థానంలో తాము శక్తి యాప్ తీసుకొస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. వైసీపీ తెచ్చిన దిశ యాప్ తో మగవాళ్లకు మాత్రమే ప్రయోజనం కలిగిందని, కానీ తాము తెచ్చే శక్తి యాప్ తో మహిళలకు ప్రయోజనం కలుగుతుందని అనిత తెలిపారు. కాబట్టి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజైన మార్చి 8న తాము శక్తి యాప్ ను మహిళల కోసం ప్రారంభిస్తామని ఇవాళ శాసన మండలిలో ప్రకటించారు.శోభనం జరిగిన మూడో రోజే బిడ్డకు జన్మనిచ్చిన పెళ్లి కూతురు.. తండ్రి ఎవరో తెలుసా..?పని చేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల గురించి వైసీపీ ఎంఎల్సీ వరుదు కళ్యాణి అడిగిన ప్రశ్నకు హోంమంత్రి సమాధానం ఇచ్చారు. ఇందులో పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం 2013 పీఓఎస్హెచ్ చట్టం అమలు చేస్తామన్నారు.మహిళల రక్షణే ధ్యేయంగా ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసే వ్యవస్థ అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# మనసు మార్చుకున్న జీవీ రెడ్డి నెక్స్ట్ స్టెప్..

**అమరావతి:**జీవీ రెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి. కూటమి ప్రభుత్వంలో ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన జీవీ రెడ్డికి ఊహించని విధంగా టీడీపీ కేడర్ నుంచి మద్దతు లభించింది. ఆయన రాజీనామాను క్షణాల్లో ఆమోదించటం పార్టీ శ్రేణులకు నచ్చ లేదు. రాజీనామా తరువాత తాజాగా బడ్జెట్ పైన జీవీ రెడ్డి తొలి సారి స్పందించారు. చంద్రబాబు పైన తన గౌరవం చాటుకున్నారు. దీంతో, తిరిగి జీవీ రెడ్డి టీడీపీలో రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ సాగింది. అయితే.. జీవీ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ పైన స్పష్టమైన ప్రణాళికతో ఉన్నట్లు స్పష్టం అవుతోంది.

రాజీనామా నిర్ణయంతోఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తాజాగా తన పదవితో పాటుగా టీడీపీకి రాజీ నామా చేసారు. ఫైబర్ నెట్ లో చోటు చేసుకున్న పరిణామాలు.. అక్కడ ఐఏఎస్ అధికారి తన నిర్ణయాలను అమలు చేయకపోవటం పైన జీవీ రెడ్డి మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యవహారాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. అంతర్గతంగా చర్చించాల్సిన అంశా లను ప్రభుత్వానికి డామేజ్ చేసే విధంగా ఓపెన్ గా మాట్లాడటం పైన మందలించినట్లు సమాచారం. దీంతో, జీవీ రెడ్డి తన పదవితో పాటుగా పార్టీకి రాజీనామా చేసారు. తాను భవిష్యత్ లో ఒక ఏ పార్టీలో చేరనని జీవీ రెడ్డి స్పష్టం చేసారు. బడ్జెట్ పైన చేసిన ట్వీట్ లో మాత్రం



చంద్రబాబు పైన గౌరవం చాటుకునే లా కీలక వ్యాఖ్యలతో మరోసారి చర్చకు కారణమయ్యారు. జీవీ రెడ్డి రాజీనామా పైన టీడీపీ కేడర్ స్పందించింది.కేడర్ మద్దతుజీవీ రెడ్డి రాజీనామాకు ఆమోదించటం పైన కేడర్ ముక్తకంఠం తో ఖండించింది. చంద్రబాబు, లోకేష్ ను పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేది కగా ప్రశ్నించారు. పార్టీ కోసం పని చేసే నేతలు, కేడర్ కంటే అధికారులకే ప్రాధాన్యత ఇస్తారా అంటూ నిలదీసారు. ఆత్మగౌరవం కోసమే జీవీ రెడ్డి రాజీనామా చేసారంటూ.. ఆయనకు మద్దతుగా నిలిచారు. జీవీ రెడ్డిని వెంటనే పార్టీలోకి తీసుకోవాలన్న డిమాండ్ చేసారు. అధికారంలో లేనప్పుడే పార్టీ కోసం పోరాడిన వ్యక్తి.. ఇప్పుడు రాజీనామా చేయడంపై టీడీపీ పెద్దలే సమీక్ష చేసుకోవాలని చురకలు అంటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకత్వం పైన కేడర్ ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఒక్క సారిగా జీవీ రెడ్డికి అనూహ్య మద్దతు లభించింది. దీంతో, జీవీ రెడ్డి తిరిగి టీడీపీలోకి ఎంట్రీ ఇస్తున్నారనే ప్రచారం సాగింది.ఏం చేయబోతున్నారుజీవీ రెడ్డి తాజాగా బడ్జెట్ లో ప్రభుత్వ ఆలోచనలను.. తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనుకూలం గా వ్యాఖ్యలు చేసారు. దీంతో, ఇక జీవీ రెడ్డి పార్టీలోకి వస్తారనే ప్రచారానికి బలం పెరిగింది. తిరిగి ఆయనకు నామినేటెడ్ పదవి కాకుండా.. మరింత ప్రాధాన్యత ఇస్తారనే వాదన వినిపించింది. ఇక, ఇప్పుడు జీవీ రెడ్డి టీడీపీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బీజేపీ లోకి జీవీ రెడ్డి వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం సాగింది. కూటమిలో ఉన్న టీడీపీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరే ఛాన్స్ ఉండదని వారు కొట్టి పారేస్తున్నారు. మరి కొంత కాలం రాజకీయాలకు దూరంగా ఉంటూ.. ఆ తరువాత పరిణామా లకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేస్తున్నారు. దీని ద్వారా ఇక రాజకీయాలకు దూరంగా ఉండాలనే నిర్ణయం నుంచి జీవీ రెడ్డి మనసు మార్చుకున్నట్లు కనిపిస్తోంది.

# కాలి నడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ బిగ్ అలర్ట్



**తిరుమల:** తిరుమలలో నడకమార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ అలర్ట్ జారీ చేసింది. ఈ మధ్య కాలంలో తరచూ చిరుతల సంచారంతో టీటీడీ అప్రమత్తం అయింది. తాజాగా నడకమార్గంలో గాలి గోపురం వద్ద తెల్లవారు జాము వేళ చిరుత సంచారం సీసీ కెమేరాల్లో రికార్డు అయింది. రాత్రి జూ పార్క్ మార్గంలో సంచరించిన చిరుత.. ఆ తరువాత మెట్ల మార్గంలో కనిపించటంతో తాజాగా అటవీ శాఖ అధికారులు వెంటనే టీటీడీ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో, టీటీడీ భక్తులకు కీలక సూచనలు చేసింది.తిరుమల నడక మార్గంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచించింది. సోమవారం రాత్రి తిరుపతిలోని జూ పార్క్ రోడ్ లో చిరుత సంచారం గుర్తించారు. సోమవారం అర్ధరాతి అలిపిరి కాలిబాట మార్గంలో గాలి గోపురం వద్ద చిరుత సంచరించినట్లు సీసీ కెమేరాల్లో కనిపించ టంతో వెంటనే స్థానిక దుకాణ దారులు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వెంటనే టీటీడీ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే, ఈ రెండు ప్రాంతాల్లో గుర్తించిన చిరుతలు ఒక్కటేనా.. వేర్వేరా అనేది అధికారులు తేల్చే పనిలో ఉన్నారు. కాలి నడక మార్గంలో గతంలో ఒక బాలుడు గాద పడటం.. ఒక బాలిక ప్రాణాలు కోల్పోవటంతో టీటీడీ అప్పటి నుంచి చిరుతల సంచారం పైన ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.చిరుత సంచారంతో టీటీడీ భక్తులను తాజా అప్రమత్తం చేసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకే 12 ఏళ్ల లోపు పిల్లలను నడక మార్గంలో అనుమతించాలని నిర్ణయించారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులుగా నడక మార్గంలో వెళ్లాలని స్పష్టం చేసారు. తిరుమల ఘాట్ రోడ్డులో వన్య మృగాల కదలికలు గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసారు.ప్రత్యేకంగా వీటి కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. శ్రీవారి మెట్టు మార్గం, అలిపిరి కాలిబాట, ఘాట్ రోడ్డుల్లో చిరుత పులి సంచారం కలవర పెడుతోంది. కాగా, టీటీడీ మాత్రం భక్తుల కు ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటుందని భరోసా ఇస్తోంది.

# ఏపీలో కొత్త రేషన్ కార్డులపై షాక్ అసెంబ్లీలో తేల్చేసిన సర్కార్..!

**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం బిగ్ షాకిచ్చింది. అసెంబ్లీ వేదికగా ఇవాళ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీనిపై క్లారిటీ ఇచ్చేశారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో నాదెండ్ల మనోహర్ చెప్పేశారు. బీజేపీ సభ్యులు ఈశ్వరరావు, విష్ణుకుమార్ రాజు, పార్థసారధి అడిగిన ప్రశ్నలపై స్పందిస్తూ నాదెండ్ల క్లారిటీ ఇచ్చారు. దీంతో కొత్తగా ఇప్పట్లో కార్డుల జారీ లేనట్లేనని తేలిపోయింది.ప్రస్తుతం బియ్యం కార్డులు ఈకేవైసీ నిర్వహణలో ఉన్నందున సేవలు నిలిపివేసినట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త బియ్యం కార్డులకు, కార్డుల విభజనకు వీలు కల్పించే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మార్చి 31 కల్లా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కాబట్టి ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త కార్డుల జారీ ఉంటుందని చెప్పకనే చెప్పేశారు."ఏపీలో భవన నిర్మాణదారులకు గుడ్ న్యూస్..! సెల్ఫ్ డిక్లరేషన్ తోనే.."ప్రభుత్వం ఎప్పుడూ పేద కుటుంబాలకు అండగా నిలబడాలని మాత్రమే కోరుకుంటోందని నాదెండ్ల తెలిపారు. రాష్ట్రంలో కోటీ 46లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, దీని ద్వారా 4 కోట్ల మందికి పైగా కుటుంబ సభ్యులకు తాము రేషన్ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం, కేంద్రం ఇచ్చే మార్గదర్శకాల ఆధారంగా వీటి అర్హత నిబంధనలు పెట్టామన్నారు.రేషన్ కార్డుతోనే అన్నీ వస్తాయని లబ్దిదారులు భావిస్తున్నారని, అందుకే దాన్ని రైస్ కార్డుగా మార్చాలని భావిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల



మనోహర్ అసెంబ్లీలో వెల్లడించారు. 4 కోట్లకు పైగా లబ్దిదారులకు తాము రేషన్ కార్డులు ఇస్తున్నామని, కానీ కేంద్రం నుంచి మాత్రం 61 శాతం సాయం అందుతోందన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్




**కరీంనగర్ :** పెద్దల సభకు సభ్యులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం విద్యావంతులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవకాశం ఇచ్చింది. అందులో భాగంగా ఉపాధ్యాయ, పట్ట భద్రుల నియోజకవర్గాలను ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డిగ్రీ పూర్తయిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే.. ఈమధ్య కాలంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి చెల్లని ఓట్లు అధికంగా కనిపించడంతో పలువురు ఆశ్చర్యపో తున్నారు. వీళ్లు విద్యావంతులా? అని ముక్కు మీద వేళ్లు వేసుకుంటున్నారు. నిజంగా డిగ్రీ పాస్ అయ్యారా? అనే సందేహాలు చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. అలాగే.. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 చెల్లని ఓట్లున్నాయి. నల్లగొండ-వరంగల్-మెదక్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లోనూ 492 ఓట్లు ఫెయిల్ అయ్యాయి. కొంతమంది ఉపాధ్యాయులు కూడా అవగాహన లోపంతో ఓటేసినట్టు తెలుస్తోంది.సాధారణ ఓటింగ్ కంటే డిఫారెంట్..శాసనసభ ఎన్నికల్లో ఈవీఎం వినియోగిస్తుంటారు. కాబట్టి పెద్ద సమస్య లేదు. మండలి ఎన్నికల్లో ఓటింగ్ వేయడం డిఫారెంట్. కౌంటింగ్ కేంద్రంలో ఉన్న పెన్ను తీసుకుని అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1, 2, 3 అంకెలు వేయాలి. ఒకవేళ రోమన్ అంకెలు వేసినా.. బ్యాలెట్‌పై ఏమైనా రాసినా ఆ ఓటు చెల్లదు. ఈ ఓటింగ్ ఎలా వేయాలనేదానిపై అభ్యర్థులు ఒకవైపు, అధికారులు మరోవైపు ప్రచారం చేస్తునే ఉన్నారు.పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు..ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో గెలుపు బాట పట్టాల్సిన అభ్యర్థుల లెక్కలు తారుమారుకావడంతో తలలు పట్టుకుం టున్నారు. దేశంలో ఎన్నికలను ఓ పండుగలా చూస్తారు. భవి ష్యత్తు నిర్మాణానికి మంచి నాయకులను ఎన్నుకోవడం కీలకమని నమ్ముతారు. అందుకే ఊరూ వాడా అందరూ దండుగా కదిలొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారు. అక్షర జ్ఞానం లేని నిరక్ష రాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని మరీ తమ హక్కు కాపాడుకుంటారు. తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేస్తుంటారు. అయితే.. నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారని చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అవుతోందని సమాచారం.

# నమస్తే భరత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బైంసా అవినాష్ కుమార్



**నిర్మల్ జిల్లా :** బైంసా పట్టణంలో సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్లోనమస్తే భారత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అవినాష్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమస్తే భారత్ దినపత్రిక యజమాన్యానికి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర మరియు హెూలీ పండుగ ఉగాది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నమస్తే భారత్ దినపత్రిక ఏ పార్టీకి అనుకూలంగా లేకుండా నిర్భయంగా నిష్పక్షపాతంగా ప్రజ లకు వార్తలు అందించడం లో ముందు వరుస లో ఉందన్నారు.. సబండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారన్నారు ఎప్ప టికప్పుడు నిజాయితీగా నిర్భయంగా నమస్తే భరత్ దినపత్రిక వార్తలు అందిస్తున్నారు అని అన్నారు

# వీధి వ్యాపారులకు మార్కెట్లో స్థలం కేటాయించాలి

**– పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ**



**డోర్నకల్:** డోర్నకల్లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం నిలిచిపోవటంతో కూరగాయలు,పండ్ల వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన అధికారులు వ్యాపారులకు దారి చూపాలని,మార్కెట్లో స్థలం కేటాయించి వారికి ఉపశమనం కలిగించాలని ఓ ప్రకటనలో కోరారు.అదే విధంగా తోపుడు బండ్ల వ్యాపారులు కూడా ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్లపై వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.అలాంటి వ్యాపారులందరికి మార్కెట్ స్థలంలో స్థలాలు కేటాయించి వీధి వ్యాపారులందరినీ ఓచోట చేర్చి వ్యాపారం చేసుకునేలాగా మున్సిపల్ స్పెషల్ అధికారి జిల్లా అదనపు కలెక్టర్,స్థానిక మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ దృష్టికి కూడా తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని పేర్కొన్నారు.

# నమస్తే భారత్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సిఐ బి రాజేష్ నాయక్



**డోర్నకల్ :–** డోర్నకల్ పట్టణ కేంద్రంలో సిఐ బి రాజేష్ నాయక్ ఆధ్వర్య ంలో నమస్తే భారత్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు నమస్తే భారత్ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా సిఐ బి రాజేష్ నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని, సమా జానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రి కలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమని, వివిధ పత్రి కలలో పనిచేసే జర్నలిస్టులకు, పత్రికలకు స్వేచ్ఛ ఉండాలని అన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా, నిస్సంకోచంగా, వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ప్రజలందరి ఆదరాభిమానాలతో పత్రికా రంగంలో నూతన ఒరవడితో అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికల్లో నమస్తే భారత్ పత్రిక ఒకటి అని తెలిపారు నమస్తే భారత్ పత్రిక యజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సరం మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు

# చదువు ఉంటే బంగారు భవిష్యత్తు

**క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు**
**గురువులను తల్లిదండ్రులను గౌరవించాలి**
**రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాద్యాయులు**
**ఘనంగా వీడ్కోలు సభ సన్మాన కార్యక్రమం**



**భద్రాద్రి కొత్తగూడెం :**చదువు ఉంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని గురువులను తల్లిదం( డులను గౌరవించాలని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతతో పాటు




ఉపాధ్యాయురాళ్లు పద్మజ వెంకటర మణలు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల పరిధిలో ఉన్న రాంనగర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళ వారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మహిళా టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీచర్లు మాట్లాడుతూ గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్య మని తెలిపారు. బాల్యం దశలో ఉన్న విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలకు దగ్గర కావాలని తెలిపారు. ఖాళీ సమయంలో సమయాన్ని వృధా చేయకుండా చదువుల పైనే దృష్టి పెట్టాలని చెప్పారు. మొదటి దశలోనే పునాది గట్టిగా ఉంటే భవిష్యత్తులో చదువుల్లో సులు వుగా రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల సూచనలకు గౌరవించి వారి అడుగుజాడల్లో నడిచి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. పిల్లలతో సరదాగా.ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించిన టీచర్లు పిల్లలతో సరదాగా ఆటపాటలతో డ్యాన్స్ వేయడం జరిగింది. దీంతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది. టీచర్లు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి చదువులో రాణించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం :**చదువు జీవితంలో సర్వోన్నత స్థానానికి చేరుస్తుందని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని చిన్నబజార్ లక్ష్మీ దుర్గా టెక్స్టైల్ అధినేత బోగ ప్రసాద్ వేదరబస్తీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. అదేవిధంగా జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రామవరం జెడ్.పి యస్ ప్రభుత్వ పాఠశాలలో నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో కూడా పరీక్ష అట్టల పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మనకి రేపు ఎలా జీవించాలో మన చదువు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు. ఈ ఇరవై రోజుల మీ కష్టం ఉంటుందని మిగతా నలభై యాభై సంవత్సరాల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాత ప్రసాద్ మాట్లాడుతూ బాగా చదువుకుని మన ఊరికి మంచి పేరు తెవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివి.యల్ కూమార్, టీచర్లు శ్రీనివాస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేటర్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా ఆకుల పద్మ నియామకం



**కూకట్ పల్లి :** తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేట్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా మేడ్చల్ మల్కాజ్గిరి లోని కూకట్పల్లి కి చెం దిన ఆకుల పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థా పకులు కోదండరాం సార్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ చేతుల మీదుగా ఆకుల పద్మ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ పరిధిలోని కార్మిక విభాగం సానిటరీ శాఖ ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాప కులు కోదండరాం సార్ కు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ పరిధిలోని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. అనంతరం కోదండరాం సార్ తో పాటుగా ఆకుల శ్రీనివాస్, పల్లె వినయ్ కుమార్ లను పద్మ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఫలితాలను సిఎం సమీక్షించుకోవాలి
## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ :** ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవని అందుకు గల కారణా లును సిఎం రేవంత్ రెడ్డి సమీక్షిం చుకోవాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. మంగళవారం, మక్దుం నగర్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో అధికారంలో ఎవరు ఉంటే వారికే అనుకూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచుకోవడం ప్రజలో వస్తున్న మార్పును చూపిస్తుందని, కావున సిఎం ప్రస్తుత ఫలితాల పై సమీక్షా చేసుకోవాలని అన్నారు. ముక్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీ పై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున గత ఎన్నికలో ఏవైతే హామీ ఇచ్చారో వాటి అమలు కొరకు ఇప్పటికైనా వాటి అమలుకొరకు పునుకోవాలని, అదే విదంగా గత ప్రభుత్వ హయాంలో ఏ విదంగానైతే ప్రభుత్వ భూములు కబ్జా జరిగాయో, నేడు మళ్ళీ అదే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని దీనికి స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుందని, దాని వల్ల ప్రజల్లో గత బిఆరఎస్ పార్టీకి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందని కావున సిఎం వెంటనే ప్రభుత్వ భూములను, చేరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం, అలాగే గత హామీలైన పెన్షన్, రుణమాఫీ, రైతుబందు అందరికి అందిస్తేనే రానున్న ఎన్నికలో గెలుస్తారని లేకపోతే ఓడిపోతారని కావున సమయం ఉన్నపుడల్లా సిపిఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సి స్థానాలు ఇస్తామని ఇచ్చినా హామీని నిలపెట్టుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు సామెల్, రవి, ముసలయ్యలు ఉన్నారు.

## పరీక్ష సమయాన్ని మార్చాలని ఏబీవీపీ డిమాండ్
## రంజాన్ మాసం పేరుతో సమయ మార్పు సరికాదని ఫైర్



**కుత్బుల్లాపూర్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నాగేష్ అధ్వర్యంలో చింతల్ ప్రాంతంలో విలేకర్ల సమవేశం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా కన్వీనర్ మాట్లా డుతూ., తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ స్కూల్ విద్యార్థుల ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చలాగాటం ఆడుతున్నదని ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే 10వ తరగతి ఫ్రీఫైనల్స్ మిట్ట మధ్యాహ్నం 12:15పీఎం నుండి 3:15పీఎం వరకు పరీక్ష నిర్వహించడం సరికాదని మండిపడ్డారు. రంజాన్ మాసానికి విద్యార్థుల పరీక్షకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. పరీక్ష భోజన సమయాని మార్చి, మరి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని ఎవరు చెప్పారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిద్ర మేల్కొని వైద్యులు, నిపుణులు చెప్పిన మాటలు విని గుర్తుతెచ్చుకొని వెంటనే పరీక్ష సమయాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్యమాన్ని శ్రీకారం చుడతామని ఏబివిపి నాయకులు హెచ్చరించారు.

# ఔటర్ పై రోడ్డు ప్రమాదం.!



**కుత్బుల్లాపూర్ :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పై రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా ఉన్న వెర్నా కారు డీసీఎంను వెనుక నుంచి ఢీ కొట్టడంతో కార్తీక్ (38) అక్కడికక్కడే మృతి చెందగా, మృతుడి భార్య, కుమారుడు ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రతులను హాస్పిటల్ తరలించిరూ స్థానిక పోలీసులు.
కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

# మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**/ నారాయణపేట్ జిల్లా :**నారాయణ పేట జిల్లాలోని కొత్త మండలాలైన కొత్తపల్లి, గుండుమాల్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ స్థలాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కాంప్లెక్స్ నిర్మించేందుకు అధికారులు మార్కింగ్ వేయగా జిల్లా కలెక్టర్ ఆ స్థలాన్ని, కాంప్లెక్స్ భవన నమూనా చిత్రాన్ని పరిశీలించారు. కాంప్లెక్స్ కు రోడ్డు నుంచి రహదారి సౌకర్యం ఎలా ఏర్పాటు చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే గుండుమాల్ మండల కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆ స్థలంలో ఉన్న బండ రాలను తొలగించిన తర్వాత భవన నిర్మాణానికి మార్కింగ్ వేస్తామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మిగతా స్థలంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ గుండుమాల్ – లింగాల్ చేడ్ బీటి రోడ్డు పనులను పరిశీలించి మిగతా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీ ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, గుండుమాల్ తహాసీల్దార్లు జయ ప్రకాష్, భాస్కర స్వామి, ఆయా మండలాల ఎంపీడీవో లు సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



**:-గార్ల :**గత వారం రోజుల క్రితం గార్ల మండలం సీతంపేట గార్ల చెరువు అలుగుల వద్ద ప్రమాధవశాత్తు జారి పడి మరణించిన బయ్యారం గ్రామ పంచాయితీ నివాసి కత్తి జంపన్న కుటుంబాన్ని ఈరోజు పరామర్శించి వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అనంతరం జంపన్న కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి,నేను ఉన్నానని అని భరోసాను ఇచ్చారు.వారితో బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,
సొసైటీ డైరెక్టర్ జులకంటి సీతారామ్ రె డ్డి,బస్వ వెంకన్న సార్,వినయ్ గౌడ్,కత్తి సారయ్య,కత్తి రమేష్,వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా :**ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖా స్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో కమిషనర్ భోగిస్వర్ అధ్యక్షతన ఎల్ ఆర్ ఎస్ ఫీజు లో 25% రాయితీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమిషనర్ , టీపీఓ సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కాగా సదస్సులో పలువురు రియల్ వ్యాపారులు తమ తమ సందేహాలను ప్రస్తావించారు. వారి సందేహాలను టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ నివృత్తి చేశారు. ఈ సదస్సుకు టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఎల్ టీ పీలు, డాక్యుమెంట్ రైటర్లు, ప్లాటు యజమానులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలో ని ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ ను, కాల్ సెంటర్ ను పరిశీలించారు.

# పిఆర్టియు నాయకుల సంబరాలు



**మద్దూరు, (మార్చి 04) :**వరంగల్ –ఖమ్మం–నల్గొండ నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పింగళి శ్రీపాల్ ఘనవి జయం సాధించిన సంద ర్భంగా కొత్తపల్లి మండల కేంద్రం చౌరస్తాలో పిఆర్టియు నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతు ఉపా ధ్యాయుల పెండింగ్ సమస్యలు, డిఎ మంజూరు గురించి మరియు పిఆర్సి శ్రీపాల్ రెడ్డి ద్వారా అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి .లాజర్ , జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాసులు మాట్లాడుతూ పి ఆర్ టి యు – టీఎస్ విజయం ఉపాధ్యాయుల విజయంగా పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందిన శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల మీద పోరాటం చేయాలనీ కోరారు.
కొత్తపల్లి మండలం అధ్యక్షులు కె . శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి భీమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆం జనే యులు రెడ్డి,ప్రాథమిక సభ్యులు కె . హన్మంతు, శేఖర్ రెడ్డి,కృష్ణారెడ్డి, వెంకటప్ప,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు కో ఆర్డినేటర్ లు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్



**తొర్రూరు :**పేద, నిరుపేదలు సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు గ్రామ కో ఆర్డినేటర్ లందరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలోని లయన్స్ క్లబ్ లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ మండల కో ఆర్డినేటర్ లు మరియు విలేజ్ కో ఆర్డినేటర్ లకు వివిధ సేవా కార్యక్రమాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆయన కుమార్తె రీనా లతో కలిసి పాల్గొని వారు మాట్లాడుతూ పేద,నిరుపేద, మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక అక్షరాస్యత, మెడికల్ క్యాంపులు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు, దేశ,విదేశాల్లో ఉన్నత చదువులకు, మెరిట్ స్కాలర్ షిప్ లు తదితర సేవా కార్యక్రమాలను అందించుటకు గ్రామాల్లో గ్రామ కో ఆర్డినేటర్ లు శక్తివంచన లేకుండా పనిచేయాలని దిశ దశ నిర్దేశించారు. అనంతరం తనకుమార్తె రీనా ను ప్రగతి సేవా సమితి వారసురాలిగా ప్రకటించారు. ఈసందర్భంగా రీనా మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి కార్యక్రమాలను ప్రజల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా పట్టణ,మారుమూల ప్రాంతాలవారికి కూడా సేవా కార్యక్రమాలు అందేవిధంగా, ప్రగతి సేవా సమితి అధికారులు, సిబ్బందిని కలుపుకొని కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, వివిధ మండలాల కో ఆర్డినేటర్ లు జినక సువార్త, ఉపేందర్,కొమ్మాలు,బర్పటి రాధ, చెడుపాక నరేష్,శివ, సుష్మిత, వివిధ గ్రామాల కో ఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఉండాలి : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపియస్



**నారాయణపేట జిల్లా :**జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 (144 సెక్షన్) అమలు జిల్లా ఎస్పీ ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్..ఈ నెల 05 వ తేది నుండి 22 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలలో 8791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్,
పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి వాగు బ్రిడ్జి పరిశీలన



**మద్దూరు, (మార్చి 04) :**ఉమ్మడి మద్దూరు మండలంలోని తిమ్మారె డ్డిపల్లిలో ఏప్రిల్ లో జరిగే బావోజి ఉత్సవాలకు 13వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సంద ర్భంగా దాదాపు నిర్మాణ పనులు పూర్తయిన పెద్దవాగు బ్రిడ్జి పనులను మంగళవారం కొడం గల్ ప్రాంత అభివృద్ధి అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంబడి సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్:-** జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లో పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళలకు రుణ వితరణ



**నిర్మల్:-**జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చిట్యాల శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్వయం సహాయక సంఘాల మహిళలలకు 60 లక్షల రుణాలను మంజూరు చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. మంగళవారం బ్యాంకు ఆవరణలో లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను బ్యాంకు అధికారులతో కలిసి అందజేశారు. మంజూరైన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పాండు, సిబ్బంది రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లె లో వెలసిన శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. వచ్చే నెల (ఏప్రిల్) 11 నుంచి 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించాలని, అలాగే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయని, కొత్తగా ఎన్ని మరుగుదొడ్లను నిర్మిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రాంగణంలో పాత మరుగుదొడ్లు 40 ఉన్నాయని, కొత్తగా గతేడాది మరో 40 మరుగుదొడ్లను నిర్మించినట్లు మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు తెలిపారు. అయితే పాత, కొత్త మరుగుదొడ్లు అన్నింటికి నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 11న ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని జాతర విధులలో పాల్గొనే అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతరలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఐడెంటి కార్డులు ఇవ్వాలని డి పి ఓ కృష్ణను ఆదేశించారు. మరుగు దొడ్ల నిర్మాణంతోపాటు 10 డ్రెస్ చెంజి%శీ%గ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు ఎంతమంది కార్మికులు ఉన్నారని అధికారులను అడగగా, మొత్తం 210 మంది పారిశుద్ధ కార్మికులు ఆలయంలో, జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య సేవలు అందిస్తారని డిపిఓ కలెక్టర్ కు తెలిపారు. ఆలయం అవరణ నుంచి జరిగే రథోత్సవంలో ఎలాంటి అపశృతి జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రథం వెళ్లేదారిలో విద్యుత్ తీగలు లేకు ండా చూసుకోవాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణమంతా విద్యుత్ అలంకరణలను చేయాలన్నారు. విద్యుత్ శాఖ పరంగా 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంతో పాటు జాతర ప్రాంగణంలో నిత్యం బ్లీచింగ్ పౌడర్ చల్లి, దుర్గంధం లేనట్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇక భారీ కేడ్స్ విష యంలో పోలీసుల సమన్వయం చేసుకోవాలన్నారు.
జాతర ఏర్పాట్ల పై అన్ని శాఖల అధికారులతో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతరలో భక్తులకు పంపిణీ చేసేందుకు అవసరమైనన్ని ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకో వాలని,మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారికి సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతరలో రెండు మొబైల్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని డీ ఆర్ డి ఓ మొగులప్ప కు సూచించారు. దేవాదాయ శాఖ నుంచి 30 మంది సిబ్బందిని డిప్యూ టేషన్ చేసుకోవాలని ఆ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కు సూచించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణకు కలెక్టరేట్ నుంచి స్పెషల్ అధికారిని నియమిస్తామని, అలాగే దేవదాయ శాఖ నుంచి ఆర్ జే సీ, ఏ సి లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ కోరారు. పారిశు ద్ధ్యం, తాగునీరు, టాయిలెట్, విద్యుత్, బందోబస్తు, ట్రాఫిక్ ఇలా ప్రతిదీ పాయింట్ టూ పాయింట్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ నుంచి ఫండ్స్ వచ్చేలా చూడాలని సంబంధిత అధికారికి ఆమె సూచించారు. జాతరలో రేట్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు 8 నుంచి 10 లక్షల మంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖ అధికారుల సమన్వయంతో అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో శాంతిభద్రతలు పరంగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. శాఖల వారీగా ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అయితే సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవాలలో పోలీసు బందోబస్తు సరిగ్గా ఉండదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపేట కోస్గి డిపోలతోపాటు మహబూబ్ నగర్, తాండూర్ డిపోల నుంచి కూడా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో జరిగే బావోజి బ్రహ్మోత్సవాలు దేశంలోనే ఇంత ఘనంగా ఎక్కడా జరగవని, ఈ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా గుర్తించేలా ప్రభుత్వానికి నివేదించాలని దేవాలయ కమిటీ సభ్యుడు కలెక్టర్ ను కోరారు. 2008లో 1.47 లక్షల ఆలయ నిధులు నారాయణపేట ఆర్డిఓ కార్యాలయంలో భూసేకరణ కోసం చెల్లించడం జరిగిందని, కానీ ఇంతవరకు రథోత్సవం జరిగే ప్రాంతంలో భూసేకరణ జరగలేదని ఇప్పుడైనా భూసేకరణ పై దృష్టి సారించాలని ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. దేవాదాయ శాఖ నుంచి ఆలయానికి రెగ్యులర్ ఈవోతో పాటు క్యాడర్ స్ట్రెంత్ కావాలని కోరారు. కాగా సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ , కడ ప్రత్యేక అధికారి శ్రీ గురులోక్ మాసంద్ ప్రభు ను, కాళికా దేవిని ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచంద్రనాయక్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మిషన్ భగీరథ డి ఈ రంగారావు, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ, ఎక్సైజ్, దేవాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక, ఇరిగేషన్, ఆర్టీసి, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులతో పాటు కొత్త పల్లి తహసిల్దార్, మద్దూరు ఎస్. ఐ, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో 7వ, రాష్ట్రస్థాయి కరాటే పోటీలు?



**ములుగు తేదీ, 04,03,2025 మంగళవారం** :మేడారంలో సూర్య షోటో ఖాన్ కరాటే వారి ఆధ్వర్యంలో ఏడవ రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ దానసరి సూర్యం అన్న తేదీ, 02,03,2025 ఆదివారం అనగా ఈ రోజున తాడ్వాయి మండలం ములుగు జిల్లాలో మేడారం కళ్యాణ మండపంలో సూర్య షోటో ఖాన్ కరాటే వారి ఆధ్వర్యంలో ఏడవ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరై కరాటే పోటీలను ప్రారంభించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దానసరి సూర్యం అన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో కరాటేను 1969 సంవత్సరంలో సెన్సి మిస్త్రీ భారతదేశానికి కరాటేను పరిచయం చేశాడని అతను జపాన్ నుండి భారత దేశపు మొట్టమొదటి బ్లాక్ బెల్ట్ కరాటే బోధకుడిగా గుర్తు చేశారు యువత చదువుతోపాటు క్రీడా రంగాలలో అన్ని రంగాలలో రాణించాలని అన్నారు అదేవిధంగా కరాటే పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధ బోయిన జగ్గారావు ఎంఈఓ రేగ కేశవరావు తెలంగాణ రాష్ట్ర పోలీస్ కరాటే యోగ కోచ్ పాయంసురేష్ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి పీరీల వెంకన్న మేడారం గ్రామం గ్రామ యూత్ అధ్యక్షులు సిద్దబోయిన రాణా రమేష్ సిద్ధబోయిన భోజరావు కుర్సం రవి మై పతి సంతోష్ కుమార్ చందా హనుమం తరావు గొంది లక్ష్మణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్పనేతాజీ చేర్ప రవి బొజ్జ అరుణ్ ములుగు జిల్లాలోని సూర్య షోటోఖాన్ కరాటే మాస్టర్స్ ఇరుప బాలాజీ గొంది మొగిలి చందా హనుమంతరావు మై పతి సంతోష్ కుమార్ గొంది హనుమంత నల్లబోయిన సర్వేష్ పునెం రామారావు గొంది లక్ష్మణమూర్తి పస్తం మహేష్ అట్టం కిష్టయ్య ఆలం కృష్ణ తేజ పసుల సూర్యనారాయణ చుంచ వెంకటేశ్వర్లు చుంచా లావణ్య అల్లెం అశోక్ పాయం జై బాబు కోరం సాంబయ్య మైపతి తిరుమలరావు ఇతర జిల్లాలోని కరాటేమాస్టర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు







**భరత్ నిర్మల్:-**పట్టణంలో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేకంగా అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమాన్ని మెరుగ్గా అమలుపరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ వైద్య పరీక్షల నిర్వహణ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని వైద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన విద్యార్థులందరికీ హెల్త్ కార్డులను అందించాలని, అనారోగ్య సమస్యలను గుర్తించినట్లయితే వారికి ప్రత్యేక పోషక ఆహారం, మందులను అందించాలన్నారు. విద్యార్థుల పోషకులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య స్థితిగతుల వివరాలను తెలియజేయాలన్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులలో అనారోగ్య సమస్యలను గుర్తించి వారి అనారోగ్య సమస్యలను అధిగమించడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక చర్యల ద్వారా ఇప్పటికే పలువురు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడ్డాయి, దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పరీక్షల పట్ల భయాన్ని తొలగించేలా, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేలా మానసిక వైద్య నిపుణులతో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత పెంపొందించేలా క్షేత్రస్థాం ఖలో బ్యాంకులకు తీసుకువెళ్లి బ్యాంకు లావాదేవీలు, వివిధ రకాల రుణాలు, బ్యాంకింగ్ ఫారములు, సైబర్ అక్షరాస్యత పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే పలు పాఠశాలల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలు పూర్తయ్యాయని తెలిపారు. విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటనలకు వీలుగా వాహ నాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని పాఠశాలల్లో నమూనా పార్లమెంట్ నిర్వహించి విద్యార్థులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఏప్రిల్ నెలలో విద్యార్థులందరికీ వివిధ అంశాలపై పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలశక్తి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో వివిధ అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరి చినం దుకు సంబంధిత అధికారులను సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నీటి కొరత ఏర్పడ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. బోరు బావుల్లో సమస్యలు తలెత్తితే వెంటనే మరమ్మత్తులు చేయించి నీటి సమస్య తలెత కుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదులు, సూచనల పెట్టెలను ఏర్పాటు చేయాలన్నారుఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామా రావు, డిఎంహెచ్ఓ రాజేందర్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గా నకిరే కంటి రాములు



**సూర్యాపేట జిల్లా, మోతే : మార్చి 4,**
:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గా సూర్యాపేట జిల్లా, మోతే మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని ఐ బి ఎస్ సెమినార్ హాల్ నందు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిడమర్తి సైదులు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు,రాష్ట్ర కమిటీ సభ్యులు పిడమర్తి సైదులు, ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకంటి రాములు మాట్లాడుతూ..పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లోఎస్సీ ల ఏబీసీడీ వర్గీకరణ సాధించటం తో పాటు దళిత, గిరిజన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల,బహుజన సమాజ శ్రేయస్సు కై జరిగే ఉద్యమాలు, పోరాటాలలో తన మేధస్సు, కలము, గళము తో తన వంతు పాత్ర ను పోషిస్తానని అన్నారు.

## ఘనంగా వీడ్కోలు సభ



**ఖమ్మం : మార్చి 4,** :స్థానిక ఖమ్మం పట్టణంలో శ్రీ వైష్ణవి ఒకేషనల్ – పారామెడికల్ కాలేజ్ లలో విద్యార్థుల వీడ్కోలు సభ స్థానిక శుభవేళ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ కందుల రవికుమార్ హాజరై విద్యార్థులకు పరీక్షల సమయం లో ఒత్తిడి లేకుండా చదవాలని,పరీక్షా కేంద్రానికి ఇన్ టైంలో వెల్లాలని, పరీక్షల సమయంలో సరైన నిద్రను కలిగి,సరైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఒకేషనల్ కోర్సులు పాసై,మంచి మార్కులు సంపాదిస్తే ప్రైవేట్ ఇంకా గవర్నమెంట్ సెక్టార్లలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దొండేటి నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇప్పటివరకు చదివిన పాఠాలు మరలా చదివి గుర్తుంచుకొని ఎగ్జామ్స్ సరైన సమయం లో వ్రాయాలని తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇనపనూరి పుల్లన్న, అధ్యాపక బృందం పుష్ప రాజ్, మనోజ్, నాగేంద్రమ్మ ,మధు,నాగమణి శ్యామన్,మాధురి లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డాన్సులు వివిధ కళల ప్రదర్శన చేసి విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ



**నిర్మల్:**–పట్టణంలోతెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. టీ జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి జి రెడ్డి మాట్లాడుతూ టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6 తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాదులోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుండి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగ బాధ్యులు గోదావరి, డాక్టరు రాణి, కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షులు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణు వర్ధన్ , ఆఫీసు సెక్రెటరీ క్రాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 తర్వాత ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొడుతున్న రాశులు ఇవే



గ్రహాలు నిర్దిష్ట సమయంలో రాశి సంచారం చేస్తాయనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొన్ని శక్తివంతమైన రాజయోగాలను కూడా ఏర్పరుస్తుంటాయి. నీడ గ్రహాలని, కీడు తల పెడతాయని అందరూ భావించే రాహువు, కేతువు ఈనెల 16వ తేదీన సంచారం చేస్తున్నాయి. ఎప్పుడూ తిరోగమనదిశలో పయనించే ఈ రెండు గ్రహాలు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారేందుకు 18 తీసుకుంటాయి.

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**యం క్రిష్ణ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు**



**నారాయణపేట జిల్లా : మార్చి 4,**
మంగళవారం టి.యు.సి.ఐ కార్యాలయంలో రవన్న వర్ధంతి సభ గోడ పత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా యం క్రిష్ణ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు , ఎ సలీం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి. టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు యస్ కిరణ్ ,ఎఐయుకెయస్ జిల్లా అధ్యక్షులు భగవంతు లు మాట్లాడుతూ..కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంధా ఆ తరువాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు. ఖమ్మం, వరంగల్, పశ్చిమ గోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాడు. ఆనాడు పార్టీ తనకప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటనా దళాల రక్షణకూ, వాటిని నిలబెట్టుటకూ, శతృదాడులను ఎదుర్కొని దళాలనూ, ఉద్యమాన్ని నిలబెట్టడానికీ తన జీవితాన్నంతా రంగరించి కృషి చేశాడు. అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషి చేశాడు. 1969లో డిగ్రీని వదిలివేసి, ఎస్.ఎఫ్. లో కా? బత్తుల వెంకటేశ్వరరావుతో పనిచేస్తూ, ఆ తరువాత 1970–72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడు. 50 సంఎల పాటు రహస్య జీవితం గడుపుతూనే, పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కు గురై అమరుడయ్యాడు. నిజామాబాద్ నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ, మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి, పట్టుదల, మెళకువగా ఉద్యమాన్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనవి. కాం రవన్న 1969–70 ప్రాంతంలో ఆనాడు చారుమజుందార్ లైన్లో కొంత కాలం పనిచేశాడు. ఆ వక్ర తరువాత 1972 నాటికే ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడు. దాని నుంచి బయటకు వచ్చి, ప్రజాపంథాలో విప్లవోద్యమ నిర్మాణం జరగాలని భావించి కాంం చంద్ర పుల్లారెడ్డి, రామనర్సయ్య, గద్దం వెంకట్రామయ్య తదితరులతో కలసి పనిచేయడం ఆరంభించాడు. అంతేగాకుండా ఎక్కువ కాలం ఏజెన్సీ వక్త బాధ్యతలే తీసుకున్నాడు. పార్టీలో 1980 నుంచి కా? డీవీకే, వి.వి. గారల నాయకత్వంలో అతివాద, అవకాశవాద పంథాకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగింది. సరైన అధ్యక్షత ప్రజాపంథా కోసం, విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం, ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచింది. ఈ అంతర్గత పోరాటంలో కా? రవన్న దృఢంగా నిలబడ్డాడు. ఈ క్రమంలోనే 1984లో సి.పి., వీరిని రివిజనిస్టులని నిందించి, వేధించినా, తాము విశ్వసించిన ప్రజాపంథాను అమలు చేసి, చీలికను సైతం ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమేగాకుండా, ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ, సైద్ధాంతిక, నిర్మాణ గుర్తింపును తెచ్చారు. 13 సంవత్సరాల సమీక్షలో కానీ, 20 సంవత్సరాల సమీక్షలో కాని, జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని, విలువైన పాఠాలతో ప్రజాపంథాను పట్టాలెక్కించే యత్నం చేశారు. కా? రవన్న నిబద్ధతగల, నిర్మాణ దక్షతగల, అంకిత భావంగల, నమ్మిన రాజకీయ, సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసే గొప్ప విప్లవకారుడు. ప్రజాపంథా రాజకీయాల మార్గదర్శకులలో ఒకడు. ఆయన మారిన సమాజ స్థితిని అర్థం చేసుకుని బోధించినవాడు. ఆ వెలుగులోనే ఈరోజు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నడుస్తున్నది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి కృషి చేస్తున్నది.

నేడు సమాజంలోని అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రిస్తున్నది. సరుకుల మార్కెట్ సమాజాన్నీ, మనుషుల మస్తిష్కాలనూ ముంచి వేస్తున్నది. దేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతున్నది. ఈ క్రమంలోనే పెట్టుబడికీ, మనువాదానికీ జత కుదిరి మనువాదం ఫాసిజంగా దేశంలో దూసుకు వచ్చింది. మతం పేర అగ్నికీలలు రాజేస్తున్నది. మతోన్మాదం జడలు విప్పి, దేశ ప్రజలను కాల్చుక తింటున్నది. ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నది. ఆధునిక ప్రజాస్వామిక భావనలు తోసిరాజని, మనువాద, ఛాందస భావవాదం సమాజంపై రుద్దుతున్నది, నిర్బంధం, సైనికీకరణ పెరిగింది. సామాజిక, సమిష్టి, సమైక్య జీవనాన్ని ధ్వంసం చేసి వ్యక్తివాదాన్ని ప్రోత్సహిస్తున్నది. మనిషిని పరాయికరణ చేస్తున్నది. దేశ వనరులను నిలువు దోపిడీ చేస్తున్న, దేశ, విదేశీ, కార్పోరేట్ కంపెనీలతో, మనువాద మోడీ ప్రభుత్వం జతకలసి దేశాన్ని అమెరికాకు జూనియర్ భాగస్వామ్యం చేస్తున్నది. ప్రాంతీయ ఆధిపత్య శక్తిగా వున్న భారత్ను బలోపేతం చేస్తున్నది. నేడు దేశంలో మనువాద, మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో, మన శ్రామిక, కష్టజీవుల, ప్రజల సమైక్య, బలమైన ఉద్యమ నిర్మాణాలే కాంం రవన్న లాంటి వారి ఆశయాల సాధనకు సరైన, నిజమైన దారి, ఫాసిజాన్ని ఓడించడానికి ఏకైక మార్గం.

# నల్ల పసుపు మీ వంటింట్లో ఉంటే ఆరోగ్యం మీ వెంటే.. క్యాన్సర్‌తో సహా ఈ రోగాలు మాయం!

పసుపు అంటేనే ఆరోగ్యానికి మేలు చేసే దివ్య ఔషధం. అలాంటిది నల్ల పసుపు అంటే దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు. నల్ల పసుపు (బ్లాక్ టర్మెరిక్) చూడటానికి నలుపు రంగులో ఉన్నప్పటికీ, దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. సాధారణ పసుపులో ఉండే గుణాలే కాకుండా, నల్ల పసుపులో ప్రత్యేకమైన పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.నల్ల పసుపులోని పోషకాలు, ఔషధ గుణాలు:నల్ల పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కణాలను నష్టం నుండి కాపాడుతుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా తగినంత మొత్తంలో లభిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది:నల్ల పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నల్ల పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఎక్కడైనా వాపు, నొప్పి ఉన్నా,



నల్ల పసుపు తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఇతర వాపు సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:నల్ల పసుపు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనది. నల్ల పసుపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.క్యాన్సర్ నివారణలో సహాయపడుతుంది:నల్ల పసుపులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నమ్ముతారు. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది:నల్ల పసుపు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు, చర్మంపై ఇతర సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడానికి నల్ల పసుపు ఉపయోగపడుతుంది.నల్ల పసుపును ఎలా ఉపయోగించాలి:నల్ల పసుపును కూరల్లో, పప్పుల్లో, ఇతర వంటకాల్లో సాధారణ పసుపులాగే ఉపయోగించవచ్చు. ఈ పొడిని పాలల్లో లేదా నీళ్లలో కలిపి తాగవచ్చు. చర్మ సమస్యల కోసం నల్ల పసుపు పేస్ట్‌ను చర్మంపై నేరుగా అప్లై చేయవచ్చు. నల్ల పసుపు క్యాప్సూల్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు. అయితే నల్ల పసుపు సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉపయోగించడం మంచిది.

# కొలెస్ట్రాల్ తగ్గాలా?

## అయితే వీటిని తప్పక ట్రై చెయ్యండి!

కొలెస్ట్రాల్...ఇప్పుడు ప్రస్తుత సమాజంలో అతిపెద్ద సమస్యగా మారింది. కొలెస్ట్రాల్ కారణంగా అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు అది గుండె జబ్బులకు దారితీస్తుంది. అటువంటి కొలెస్ట్రాల్ ను తగ్గించడం కోసం మన వంటింట్లో లభించే ఏడు శక్తివంతమైన దినుసులను మనం ప్రయత్నం చేయవచ్చు. తద్వారా మనం కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.అల్లం, వెల్లుల్లి తో కొలెస్ట్రాల్ కు చెక్
ప్రతి ఒక్కరం మనం ఇళ్లల్లో అల్లం వెల్లుల్లి తప్పకుండా వాడుతూ ఉంటాము. అటువంటి అల్లం, వెల్లుల్లి రెండు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అల్లం టీ రోజు తాగితే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అంతేకాదు వెల్లుల్లి కూడా కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది."నేలపై నిద్రిస్తున్నారా? ఒక్క సారి ఇది తెలుసుకోండి.. మీకే మంచిది.!"పసుపు, మెంతులతో కొలెస్ట్రాల్ కంట్రోల్ఇక నిత్యం మనం ఉపయోగించే వాటిలో పసుపు కూడా ఒకటి. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మన శరీరంలో



కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తుంది. పసుపును ఉపయోగిస్తే కూడా కొలెస్ట్రాల్ బాగా తగ్గుతుంది. మెంతులను రాత్రిపూట నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే కూడా మెంతులలో ఉండే ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గడానికి దోహదం చేస్తుంది.గ్రీన్ టీ, తులసి ఆకులతో చెడు కొవ్వు నుండి ఉపశమనంప్రతిరోజు టీ, కాఫీలను తాగేవారు వాటిని తాగకుండా గ్రీన్ టీ చేసుకుని తీసుకుంటే కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యం బాగుపడుతుంది. ఇక తులసి ఆకులను కూడా వేడి నీళ్లలో కానీ టీలో కానీ వేసుకుని మరిగించి తాగితే కొలెస్ట్రాల్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కొలెస్ట్రాల్ని నియంత్రించడానికి తులసి చేస్తాయి.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 డైరీ ఆవిష్కరించిన వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ జిల్లా: 4 మార్చి** వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ: ప్రతి ఒక్క పౌరులు సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, భారతదేశంలో మనుషులకు సమానంగా ప్రకృతికి సైతం హక్కు ఉందని కావున ప్రతి ఒక్కరూ వారి హక్కులను తెలుసుకొని ఇతరుల యొక్క హక్కును భంగం కలిగించకుండా స్వేచ్ఛగా జీవించాలని కోరారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నేటి సమాజంలో ప్రతి ఒక్కరిని ప్రశ్నించేలా, ప్రభుత్వ అధికారులను జవాబుదారీతంగా ఉండేలా మరియు ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలన నిర్వహించడంలో సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సహ చట్టాలపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు. అలాగే సహ చట్టం సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యాహి యా జాబిరి, హనుమకొండ జిల్లా మీడియా కన్వీనర్ హాలిం షరీఫ్, వరంగల్ జిల్లా లీగల్ అడ్వైజర్ షేక్ కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్సపరం బిగించికరెంటు కష్టాలు తొలగించండి పాపన్ పేట్ గ్రామస్తుల ఆవేదన



**బెజ్జూర్,:మార్చి 04,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని పాపన్ పేట్ గ్రామంలోనీ బుజడి వాడ,లో మీసారి బాపు ఇంటినుండి విద్యుత్ ప్రాబ్లెమ్ వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని,ప్యాన్లు, మోటర్లు, కులా ర్లుకు,కరెంట్ సరిపడడం లేదని తక్కువ వొల్టేజ్ ఉందని,అధికారులకు చెప్పిన చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారనీఆర్టీ ఐ లైవ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ లింగ య్య దృష్టికి తెలియ జేయగా, వెంటనే ఏడి కి చరవాణి ద్వారామాట్లాడి వివరణ కోరగా పాపన్ పేట్ లో కరెంట్ ప్రాబ్లెమ్ ఉన్నది వాస్తవమే అని,వారం లోపు ట్రాన్ఫరం బిగించి ఇబ్బందులు లేకుండా చేస్తామని గ్రామస్తులకు బరోసా ఇచ్చారు. ప్యాన్లు, కాలర్లు, మోటర్లు పనిచేయడం లేదని తెలిపారు. మిషన్ భగీరది నీళ్లుఅసలే రావడం లేదని, పలు మార్లు అధికారులకు చెప్పినపట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై కార్యదర్శిని చరవాణి ద్వారా వివరణ కోరగా పై అధికారుల కు తెలియ పరిచి వెంటనే నీళ్లు సరఫరా కు వచ్చే ఏర్పాట్లు చేస్తానని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాపన్ పేట్ గ్రామస్తుల బాధలు, కష్టాలు అవస్థలు లేకుండా అదు కోవాలని మీడియాతో వేడుకొన్నారు

## ల్యాండ్ చెరువుల ఆక్రమా లపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం మన్యం జిల్లా :** పార్వతీపురం నియోజకవర్గం లో ల్యాండ్, చెరువు ఆక్రమణల నిగ్గు తేల్చేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అసెంబ్లీలో ప్రస్తావించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకు ందని, ఆ సదస్సులను ఎప్పటికీ ఇంప్లిమెంట్ చేస్తారని ఎమ్మెల్యే మంత్రిని ముందుగా అడిగారు. అనంతరం నియోజకవర్గంలో సమగ్రమైన భూములు వివరాలు లేవని,రెవెన్యూ శాఖ,ఆర్డీవో,కలెక్టర్ వద్ద కూడా లేవని ఎమ్మెల్యే ప్రస్తావించారు. సరైన రికార్డు లేనందున 2019 నుంచి గత వైకాపా పాలనలో అనేక ఆక్రమాలు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పార్వతీపురం పట్టణం పరిసర ప్రాంతాల్లో 70 వరకు చెరువులు ఉండేవని, అవి ప్రస్తుతం 14 అయిపోయాయని వివరించారు. చెరువులు కప్పేసి రియల్ ఎస్టేట్ లకు ఇచ్చి దందాలు నడిపారని అందుకు గత ఎమ్మెల్యే ప్రధాన కారకులని ఎమ్మెల్యే అన్నారు. చెరువు కప్పేయడం రియల్ ఎస్టేట్ కి ఇవ్వడం , ఏవో తప్పులు చూపించి రిజిస్ట్రేషన్ చేయడం తదితర దందాలు నడిచాయని ఈ కారణంగా పేదలే తీవ్ర అన్యాయాన్ని గురయ్యారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వస్తున్న సమస్యల్లో ఎక్కువగా పట్టాలకు సంబంధించినవేనని ఎమ్మెల్యే అన్నారు. గత ఎమ్మెల్యే స్వయంగా ఎమ్మార్వో సంతకాలు పెట్టేసిన ఉదాంతం కూడా ఉందని, ఇటువంటి తీరు రాష్ట్రంలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చేందుకు పేదలకు న్యాయం జరిగేలా చేసేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని స్పీకర్ ని ఎమ్మెల్యే కోరారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించిన నెక్కొండ సిఐ. శ్రీనివాస్




**నెక్కొండ: 4 మార్చి** వరంగల్ జిల్లా,నెక్కొండ మండల పోలీస్ స్టేషన్లో నెక్కొండ సిఐ.శ్రీనివాస్ మంగళవారం సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించారు. సహ చట్టం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్ ఆధ్వర్యంలో సొసైటీ డైరీ మరియు క్యాలెండర్ నెక్కొండ సీఐ శ్రీనివాస్ మరియు ట్రైనింగ్ ఎస్.ఐ మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెక్కొండ సీఐ మాట్లాడుతూ: ప్రతి ఒక్క పౌరులు సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సహ చట్టల వినియోగం తెలుసుకొని సామాన్య ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని స్వయంగా వారే ఏ ప్రభుత్వ కార్యాలయాల్లోనైనా పొందే అటువంటి హక్కు వారికి ఉంటుందని, సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నేటి సమాజంలో ప్రతి ఒక్కరిని ప్రశ్నించేలా, ప్రభుత్వ అధికారులను జవాబుదారీతంగా ఉండేలా మరియు ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలన నిర్వహించడంలో సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని, సహ చట్టం సభ్యులు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ఎంతోమంది విద్యార్థులు స హ చట్టలపై అవగాహన పొంది సమ సమాజ నిర్మాణంలో వారి వంతు కృషి చేస్తున్నారని ఇలాగే సహ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మిం చాలని కోరారు. అలాగే సహ చట్టం సభ్యులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సమా చార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్, వరంగల్ జిల్లా మీడియా కన్వీనర్ కల్లేపు గణేష్, తరంగాలు రిపోర్టర్ పోగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా భారతీయ జనతా పార్టీ గెలుపు సంబరాలు

**ఓదెల : మార్చి 4** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన మల్కా కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధిస్తున్న సందర్భంగా బీజేపీ ఓదెల మండల నాయకుల ఆధ్వర్యంలో, బానసంచాకాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ..టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించిన ఉపాధ్యాయులకు,గెలుపు కోసం పనిచేసిన బిజెపి కార్యకర్తలకు, నాయకులకు, ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో కూడా రాబోయే స్థానిక సంస్థల



ఎలక్షన్ లో బిజెపి గెలవడం ఖాయమని ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలంగా నమ్ముతున్నారని, అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలు రూపకల్పన చేశారని, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తెలంగాణలో బిజెపి గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్,తీర్థాల కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, కౌన్సిల్ మెంబర్ చర్లపల్లి రాజు, పుల్లూరి పృథ్వీరాజ్, ఎరవెల్లి అనిల్ రావు, ఎండి తాజుద్దీన్, పులి కొమురయ్య, తోట్ల సతీష్, శని గారపు రమేష్, కుల సదయ్య, ఎంబడి కుమార్, దాత రాకేష్, రాచర్ల అశోక్, మెరుగు సారంగం, భూషణ వేణి సత్యనారాయణ, గిట్ల దినేష్ రెడ్డి, కర్రె ప్రభాకర్, కొక్కుల శ్రీకాంత్, రాంనేని శివ, రామినేని సతీష్, మాడుగుల ఎల్లారెడ్డి, దేవరకొండ శ్రీనివాసు, రెడ్డిపాక శ్యామ్, క్యాతం సాయి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం బాడర్ లా కొట్లాడిన మల్లి ఊరి కోసం గన్ పట్టే పరిస్థితి కల్పించద్దు

**శివకుమార్ భారతీయ జనతా పార్టీ కాగజ్నగర్ పట్టణ అధ్యక్షులు**



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: మార్చి 4,** మంగళవారం కాగజ్ న గర్ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పట్టణ అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ..గత కొద్ది రోజులుగా నియోజక వర్గంలో పలు సోషల్ మీడియాలో పార్టీ పరంగా నియోజకవర్గ అభివృద్ధి పరంగా,ఆరోపణలు మానేసి వ్యక్తిగత ఆరోపణలపై కొంతమంది అతి ఉత్సాహం చూపిస్తున్నారు. వ్యక్తి గత ఆరోపణలకు రావద్దు. దమ్ముంటే నియోజకవర్గ సమస్య మీద కొట్లాడలి కానీ లేనిపోని పదజా లాలతో దూషించడం సరికాదన్నారు. నియోజకవర్గంలో ఉన్న పలు పార్టీల పెద్దలతో వ్యక్తిగతంగా మంచి మంచి అవినాభావ సంబం ధాలు ఉన్నాయని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టే వ్యక్తిగత ఆరోపణలకు మా పార్టీ లో తావు ఉండదు అని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పేరు రాసి 2005 ఫిబ్రవరి 25 న సోషల్ మీడియాలో రెండు అసభ్యకరమైన పదజాలాలతో పోస్ట్ పెట్టడం జరిగింది. హరీష్ బాబుని పిచ్చోడు అని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారు ఒక డాక్టర్ గా పై చదువులు విదేశాల్లో పూర్తి చేసి వచ్చి సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం కొంత మంది జీర్ణించుకోలేక ఇలాంటి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణ విషయమై 2005 మార్చి 1వ తేదీన సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసి మూడు రోజులు గడిచిన పోలీసు వాళ్ళు మాత్రం ఎలాంటి ఎంక్వయిరీ చేయలేదు. దీన్నిబట్టి నేను ఒకటే చెప్పదలుచుకున్న దీనివల్ల జరగబోయే పరిణా మాలకు పూర్తి బాధ్యత పోలీస్ శాఖ వారే వహించాల్సి ఉంటుం దని గుర్తుంచుకోవాలన్నారు. ఎందుకంటే నేను మార్చి 1వ వ తారీకు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తు చేస్తూ సోషల్ మీడియాలో ఎవరో వ్యక్తులు పోలీస్ స్టేషన్లో నాపై కేసు పెట్టారు అని చెప్పి పోస్ట్ చేయడం జరిగింది. వ్యక్తి గా కాదు భారతీయ జనతా పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కే శివకుమార్ అనే నేను అని మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్న అన్నారు. మీరు వ్యక్తిగతంగానే పోదాం అనే ఆలోచనలో ఉంటే నేను దానికి కూడా సిద్ధంగా ఉన్నా. ఖబర్దార్ బిడ్డలారా నేను బార్డర్లో తుపాకి వదిలేసి వచ్చిన మళ్లీ తుపాకీ లేపే పరిస్థితినాకు కల్పించద్దని తెలియజేస్తున్నా అని హెచ్చరించారు. సంబంధిత పోలీస్ శాఖ జిల్లా పోలీస్ అధికారి ఎస్పీ వెంటనే ఈ పోస్ట్ పై స్పందించి తదుపరి విచారణ జరిపించవలసిందిగా తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో నిందితుడైన భర్త అరెస్ట్

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :04,మార్చి** : కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా నిన్న అనుమాన స్పదంగావివహిత మహిళామృతి కేసు వివరాలు,వెల్లడించిన సి ఐ శ్రీనివాస్ రావు 03.మార్చి 2025 రోజున ఉదయం గుర్లె లలిత (భర్త పేరు గణేష్ వయస్సు:38 సం.లు, కులం బారే, ని.లోడ్-పల్లి గ్రామం) అనే మహిళ పెంచికల్ పెట్ మండలం , లోడ్-పల్లి గ్రామం శివారులోని మామిడి తోటలో హత్య కు గురైంది. మృతురాలి తల్లి సోనుల్లె తానక్క, (రుద్రాపూర్ గ్రామం ) ఇచ్చిన ఫిర్యాదుపై హత్యా నేరం క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించనైనది.దర్యాప్తు లో భాగంగా ఈ రోజు 04.మార్చి 2025 నఉదయం 10.30 గంటల సమయంలో పరారీలో ఉన్న మృతురాలి భర్త గుర్లె గణేష్, తండ్రి కొండుమేర, వయస్సు: 43 సం,,రాలు అనునతన్ని ఎల్కపల్లి బస్ స్టాండ్ వద్ద అరెస్ట్ చెయ్యటం జరిగింది. విచారణలో నేరస్తుడు తన భార్య పై




అనుమానంతో ఆమె ను చంపాలని నిర్ణయించుకొని, 02.మార్చి 2025 రోజున రాత్రి 9 గంటల సమయంలో ఆమెతో గోడవ పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు కొట్టినాడు. లలిత తన భర్తకు ఎదురు తిరిగి , ఎవరో చెప్పిన మాటలు విని నన్ను ఎందుకు కొడుతున్నావు, అని ఎదురు ప్రశ్నించింది. భార్యను చంపాలని అనుకున్న గణేష్ ఎవ్వరికి కనపడకుండా చేనుల్లో నుండి ఇంటికి వెళ్దాము అని చెప్పి, తన భార్యను తిట్టుకుంటూ కొట్టుకుంటూ మామిడితోట లో నుండి తీసుకొని వెళ్తూ మామిడి చెట్టు క్రింద కు వెళ్ళగానే, ఒక్కసారిగా లలిత చాతిపై గట్టిగా కొట్టగా ఆమె క్రిందపడి పోతుంది. గణేష్ ఆమే పై కూర్చొని,తన మెడ లో ఉన్న తువ్వాల తీసి మొఖము పై కప్పి ఆమె ముక్కు, నోరును గట్టిగా చేతులతో అదిమి పెట్టగా ఊపిరి ఆడక చనిపోయింది. లలితను హత్య చేసిన కేసులో నిందితుడైన భర్త గణేష్ వద్దనుండి టవల్ సాధనపరచుకొని , గణేష్ ను అరెస్ట్ చేసినట్లు కాగజ్నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.కేసు విచారణా అధికారి :- కె. శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కాగజ్ నగర్ రూరల్, విచారణలో సహకరించినవారు కొమురయ్య, ఎస్ఐ పెంచికల్-పెట్ మరియు పోలీస్ సిబ్బంది. పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గా డాక్టర్. నెమ్మాది ఉపేందర్

**సూర్యాపేట జిల్లా, మునగాల : మార్చి 4,** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ ఉద్యోగ సంఘం అయిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడ్వాయి గ్రామ వాసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తాడ్వాయి తండా ప్రధానోపా ధ్యా యులు డాక్టర్.నెమ్మాది ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నిక యారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని ఐ బి ఎస్ సెమినార్ హాల్ నందు జిల్లా నూతన కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిడమర్తి సైదులు హాజరయ్యారు.రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకత్వం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర కోశాధికారి చింత జాన్విల్సన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉట్కూరు జానకిరాములు,రాష్ట్ర కమిటీ సభ్యులు పిడమర్తి సైదులు, ఇతర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయక త్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్. నెమ్మాది ఉపేందర్ మాట్లా డు తూ..మాన్యులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లోఎస్సీ ల ఏబీసీడీ వర్గీకరణ సాధించటం తో పాటు దళిత, గిరి జన, బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల,బహుజన సమాజ శ్రేయస్సు కై జరిగే ఉద్యమాలు, పోరాటాలలో తన మేధస్సు, కలము, గళము తో తన వంతు పాత్ర ను పోషిస్తానని అన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు

**స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలిసిపోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని, నేరేడుచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులుకొణతం నాగిరెడ్డి**





**//నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణ బిజెపి కార్యాల యంలో కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసినటువంటి స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలిసిపోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని, ఆ మార్గంలో ప్రయాణించే కొత్త వారికే కాకుండా పాతవారు సైతం స్పీడ్ బ్రేకర్స్ అసలు గుర్తించటానికి వీలు లేకపోవటంతో పలువురు వాహనంపై నుంచి కింద పడడం జరుగుతున్నదని, మరీ రాత్రి సమయంలో అయితే చాలా ప్రమాదకరమని తెలియజేస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పీడ్ బ్రేకర్లకి చీకట్లో సైతం గుర్తించదగ రంగులు వేసి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి, , స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు, మెట్టు శ్రీనివాసరెడ్డి, గంధం శావయ్య, బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, సమ్మెట నాగరాజు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ కు స్వాగతం పలికిన కలెక్టర్ పోలీస్ కమిషనర్

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన పోలీస్ కమిషనర్ అనురాధ**





**/కొమురవెల్లి:**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు కొమురవెల్లి మల్లికార్జున స్వామి, కొండపోచమ్మ తల్లి దర్శనానికి వచ్చిన సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్, కొము రవెల్లి టెంపుల్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేశారు తదనంతరం పోలీసుల గౌరవ వందనా న్ని స్వీకరించిన గవర్నర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ





**కొమురవెల్లి:**మొక్కులు చెల్లించుకోవడానికి కుటుంబ సమేతంగా వచ్చిన గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీ రఘు నందన్ రావుసిద్దిపేట జిల్లా కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి హర్యాన గవర్నర్ బండారు దత్తా త్రేయ కుటుంబ సమేతంగా వచ్చారు ఆయనతోపాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు వచ్చారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, సిపి అనురాధ,ఆలయ ఈవో, రామాంజనేయులు,వారికి పుష్ప గుచ్చాలు అందజేశారు తదనం తరం గవర్నర్ పోలీస్ వందనాన్ని స్వీకరించారు దాని తర్వాత ఆలయ అధికారులు,పూజారులు పూర్ణకుంభంతో గవర్నర్ని ఆలయంలోకి ఆహ్వానించారు ఆలయంలో పూజారుల ఆశీర్వాద వచనాలతో పూజా కార్యక్రమాల అనంతరం పట్నం వేసి మొక్కు లు చెల్లించుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతాం

**యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి... ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువతకు పిలుపునిచ్చారు.**



**నేరేడుచర్ల :** నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని, యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజుశ్రీను అన్నారు మంగళవారం నాడు నేరేడుచర్ల ఏఐవై ఎఫ్ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత రాజకీయాలకు రావాలని, నేడు ప్రజాప్రతినిధులుగా యువ రక్తం అవసరం ఉందని,ప్రస్తుతం దేశంలో కులాలు, మతాలు, ప్రాంతా ల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారని ఈ తరు ణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐక్యమత్యం గా ఉండాలన్నారు.చెడు రాజకీయాలను,ధన రాజకీయాలను భూస్థా పితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు.ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రం లో 1,91,126 పోస్టు లు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదల య్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీరాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టు కోలేదన్నారు.హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేప టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నా యన్నారు.పాలకులు అనుసరి స్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పెరిక భరత్, ధూపాటి అనిల్, వినయ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దందాకు చెక్ పడేనా?

**మూడు రేషన్ బియ్యం బస్తాలు ఆర్ నోట్ల కట్టల మాదిరిగా కాసుల రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్న దళారులు పట్టుబడితే మామూలు కేసులు లేదంటే కాసుల వర్షం**



**చేగుంట మార్చి 4:**
ఉమ్మడి వెల్దుర్తి మండలం లో జోరుగా నడుస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందా, నెలలో మొదటి రెండు వారాలను ఇచ్చే రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు లబ్దిదారులను మచ్చిక చేసుకుని వారి నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని మండలంలోని బడా వ్యాపా రులకు అధిక ధరలకు విక్రయిస్తూ వాళ్ల వ్యాపారాన్ని మూడు రేషన్ బస్తాలు ఆరు నోట్ల కట్టలుగా మాదిరిగా కాసుల రేషన్ బియ్యం దంధాలు కొనసాగిస్తున్నారు. అలాగే వీరు కొన్న రేషన్ బియ్యం కిలో 10 లేదా 12 రూపాయల లాగా కొనుగోలు చేసి మండలంలోని కొన్ని రైస్ మిల్లకు కిలో రూపాయలు 18 లేదా 20కి విక్రయిస్తున్నారు. అట్టి రైస్ మిల్ యజమానులు వాటి రీసైకిలింగ్ చేసి కిలో రూపాయలు 25 నుంచి 30 రూపాయ లకు విక్రయిస్తు దళారులు రేషన్ దందలు యదేచ్చగా కొనసాగి స్తున్నారు.మండలంలో అక్రమ రేషన్ దందన్ కొనసాగి స్తున్న దళారులను అధికారులు పట్టుకుంటున్నారు కానీ,అవి ఎక్కడి నుండి తెస్తున్నారు అన్న మూలాలకు మాత్రం అధికారులు వెళ్ళ డం లేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.పట్ట పగలే రేషన్ బియ్యా న్ని దళారులు కొనుగోలు చేస్తున్న అధికారులు చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపడ తాలేరని విమర్శలు కూడా మండలంలో జోరుగా ఉన్నాయి.అంతే కాకుం డా రేషన్ బియ్యం వలన కలిగే ఉపయోగాలను అధికారులు ప్రజ ల్లోకి తీసుక వెళ్లడంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి.

# పేరుకే బీసీ ప్రధాని బీసీ కుల గణన పై మాత్రం చిత్తశుద్ధి లేదు

**బీసీ నేత ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**



**పాలక వీడు** కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి చిత్తశుద్ధి నిరూపించు కావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు అయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి బుర్రి చంద్రయ్య, కొమర్రాజు వెంకట్, మరియు అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూహిందువులకు బ్రాండ్ అంబాసిడర్ గా చెప్పుకుంటున్న బిజెపి పార్టీ, బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ నిజంగానే హిందువులపై, వారి అభివృద్ధి పై ప్రేమ, నిజాయితీ ఉంటే హిందువులలో మెజారిటీగా ఉన్న బీసీల కుల గణన చేపట్టాలని ఆ సర్వేలో తేలిన దామాషా ప్రకారం చట్టసభలలో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలో బీసీల వాటాను బీసీలకు ఇవ్వడానికి ఈ డబ్ల్యూ ఎస్ మాదిరిగా పార్లమెంట్లో బిల్లు తేవాలని ఆయన కోరారు.విద్య,వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, అందుకోసం బీసీలు అందరూ కేంద్ర ప్రభుత్వంపై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని ప్రైవేట్ రంగాలలో కూడా కులగణన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంలో వెంటనే బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అందుకొరకు తెలంగాణ వ్యాప్తంగా బీసీ జేఏసీలను ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగాఅందరం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు

# ఘనంగామహోత్సవం....

**రేణిగుంట మండలం:**తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తారకరామ నగర్ లో శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూల అలంకరణలతో ఆంజనేయస్వామి గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆంజనేయస్వామి కి భక్తులు చాలామంది విచ్చేశారు. అంగరంగ వైభవంగా శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవం జరిగింది.ఈ కార్యక్రమం శ్రీ అభ హస్తఆంజ నేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

# ప్రభాకర్ ప్రధమ వర్ధంతి వేడుకలు యాదవ్...

**//ఏర్పేడు:**ఏర్పేడులోఘనంగా నిర్వహించిన సర్పంచ్ గుణ యాదవ్ ఆముందూరు పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నవరం ప్రభాకర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ గుణ యాదవ్ రాచేటి సుబ్రహ్మణ్యంలిఆధ్వర్యంలో ప్రభాకర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా 300 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అన్న తమ్ముళ్ళ దాడిలో అన్న మృతి

**మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 4:**కుటుంబ కలహాల్లో అన్నపై తమ్ముడు దాడి చేయడంతో అన్న మృతి చెందిన సంఘటన మాసాపేట మండల కేంద్రంలో జరిగింది స్థానికుల వివరాల ప్రకారం గ్రామాని కి చెందిన దుంపల రాజు,అతని తమ్ముడు చందు కుటుంబ కలహాల నేపథ్యంలో సోమ వారం రాత్రి గొడవ పడ్డారు,ఈ గొడవలో తమ్ముడు చందు, అన్న రాజు పై దాడి చేయడం తో రాజు అక్కడికి అక్కడే మృతి చెందారు , స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**వనపర్తి ప్రతినిధి,4 పెద్దమందడి:**పెద్దమందడి మండల కేంద్రములోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - పెద్దమందడిలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుక లు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వారికి కేటాయించిన తరగతిలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందించారు.పాఠశాల ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు రాబోవు పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు విద్యార్థులు మంచి ఫలితా లు సాధించి పై స్థాయికి వెళ్లాలని వారు కోరారు.ఒక రోజు కలెక్టర్ గా శ్రీలత,జిల్లా విద్యాధికారి నందిని, జిల్లా ఉపవిద్యాధికారి శ్రీదేవి, మండల విద్యాధికారిని మాధురి,ఆర్ .జె.డి సిద్ర, ఫిజి కల్ డైరెక్టర్ ప్రవళిక స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా ఒకరోజు వారి వారి హోదాలో బా ధ్యతలు చేపట్టారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న ఉపాధ్యాయులు శాంతన్న,ఫిజికల్ డైరెక్టర్ మన్నెం మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# నల్లంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గాభవాని మాత బోనాలు

**సంగారెడ్డి** జిల్లా రాయికోడు మండలం నల్లంపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరఆషాడమాసం పురస్కరించుకొని దుర్గా భవాని మాత బోనాలు గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి కుల మతాలకు అతీతంగా ఆడపడుచులు నెత్తిపై బోనం ఎత్తుకొని శివశక్తుల పూనకాలతో పోతురాజుల విన్యా సాలతో డోలుచప్పులతో గ్రామంలోని పుర వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్ద కు బోనాలు సమర్పించడం జరిగింది ఆ తర్వాత అన్న దాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామంలోని పాడిపంటలు బాగా పండి పిల్ల పాపల తో సుఖసంతోషాలతో గ్రామ ప్రజలు ఆయురారో గ్యాలతో అందరూ అన్నదమ్ముల వల్లే కలిసిమెలిసి ఉండాలని ఆ యొక్క దుర్గమ్మ తల్లిని గ్రామ ప్రజలందరూ వేడుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పట్లోలా సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసియం యస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,గుండప్ప పాటిల్ ,గ్రామ ప్రజలు మరియు పెద్దలు యువ కులు,సోదర సోదరీమణులు భారీగా పాల్గొని ఘనంగా బోనాలపండుగ నిర్వహించడం జరిగింది.

# భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

**ముంబై,మార్చి4:** ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెలి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా
ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన (ఇ÷ఎ) మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# భక్తులకు అండగా పరమాత్ముడు!

**తిరుమల,మార్చి4:** భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుం డా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసా గుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబు తున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వ వ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపా సనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడ ంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి.

# జడేజా బౌలింగ్ లో జోష్ ఇంగ్లిస్ ఔట్ ఆసీస్ 152/4

దుబాయ్ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో మ్యాచ్ లో ఆస్ట్రేలియా నాలుగో వికెట్ జోష్ ఇంగ్లిస్ రూపంలో కోల్పోయింది.. 11 పరుగులు చేసిన ఇంగ్లిస్ ను జడేజా పెవిలియన్ కు చేర్చాడు. ఈ మ్యాచ్ లో జడేజాకు ఇది రెండో వికెట్ .. ఇక ఆస్ట్రేలియా బ్యాట్స్ మెన్ లబూషేన్ 29 పరుగులు చేసి రవీంద్ర జడేజా బౌలింగ్ లో మూడో వికెట్ గా పెవిలియన్ కు చేరుకున్నాడు. అంతకు ముందు వరుణ్ చక్రవర్తి తొలి ఓవర్ లోనే ట్రావీస్ హెడ్ ను రెండో వికెట్ కి పెవిలియన్ కు పంపించాడు. 39 పరుగులు చేసిన ట్రావీస్ హెడ్ వరణ్ బౌలింగ్ లో గిల్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు..ఇక ఇండియాతో జరుగుతున్న సెమీస్ మ్యాచ్ లో ఆదిలోనే ఆస్ట్రేలియాకు ఎదురు దెబ్బతగిలింది.. కూపర్ సున్నా పరుగులకే షమీ బౌలింగ్ లో ఔటయ్యాడు.. ఈ వికెట్ షమీకి లభించింది.. ఇక తొలి ఓవర్ లోనే ట్రావిస్ హెడ్ లైఫ్ లభించింది. షమీ తన బౌలింగ్ లోనే రిటర్న్ క్యాచ్ పట్టుకోవడంలో విఫలమయ్యాడు. ప్రస్తుతం స్మిత్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. అతడికి తోడుగా అలక్స్ క్యారీ లు క్రీజ్ లో ఉన్నాడు. ఆసీస్ 28 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది.అయిదుగురు స్పిన్నర్లతో ఆసీస్ఇక ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది.. ఏకంగా అయిదుగురు స్పిన్నర్ లతో బరిలోకి దిగింది. భారత్ కు ఎదుర్కొనేందుకు స్పిన్ తంత్రాన్ని ప్రయోగించనుంది. నలుగురు స్పిన్నరలతో బరిలోకి దిగి న్యూజిల్యాండ్ పై విజయం సాధించిన ఇండియా టీమ్ ను స్ఫూర్తిగా తీసుకున్న ఆసీస్ ఇప్పుడు అదే స్పిన్ తంత్రాన్ని మనపై ప్రయాగించేందుకు సిద్దమైంది. జంపా, తన్వీర్, కూపర్, మ్యాక్స్వెల్ లో లబుషేన్ తో కూడా స్పిన్ బౌలింగ్ చేయించనుంది.. మన కంటే ఒక స్పిన్నర్ ను అదనంగానే జట్టులోకి తీసుకుంది. ఇక టీమ్ ఇండియా జట్టులో ఎటువంటి మార్పులు చేయలేదు..ఆసీస్ జట్టు కూపర్ కొన్నెల్లీ, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్



మ్యాక్స్వెల్, బెన్ డ్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, తన్వీర్ సంఘాభారత్ జట్టు రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమీ.

# లబూ షేన్ ఔట్‌జడేజాకు వికెట్



దుబాయ్ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో మ్యాచ్ లో ఆస్ట్రేలియా మూడో వికెట్ కోల్పోయింది.. వరుణ్ చక్రవర్తి తొలి ఓవర్ లోనే ట్రావీస్ హెడ్ ను పెవిలియన్ కు పంపించాడు. 39 పరుగులు చేసిన ట్రావీస్ హెడ్ వరణ్ బౌలింగ్ లో గిల్ క్యాచ్ పట్టడంతో ఔటయ్యాడు..ఇక ఇండియాతో జరుగుతున్న సెమీస్ మ్యాచ్ లో ఆదిలోనే ఆస్ట్రేలియాకు ఎదురు దెబ్బతగిలింది..కూపర్ సున్నా పరుగులకే షమీ బౌలింగ్ లో ఔటయ్యాడు.. ఈ వికెట్ షమీకి లభించింది.. ఆ తర్వాత ఆస్ట్రేలియా బ్యాట్స్ మెన్ లబూషేన్ 29 పరుగులు చేసి రవీంద్ర జడేజా బౌలింగ్ లో ఔట్ అయి పెవిలియన్ కు చేరుకున్నాడు. 22.3 ఓవర్లలో 110 పరుగులు చేసింది ఆసీస్.

# ఐపీఎల్ 2025కి ముందు బీసీసీఐ బిగ్ డెసిషన్




ఈ నెల 22వ తేదీ నుంచి ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది. ఇప్పటికే కొందరు విదేశీ క్రికెటర్లు భారత్‌కు చేరుకుని ఆయా జట్లతో ప్రాక్టీస్ సెషన్స్ కూడా ప్రారంభించారు. ఇప్పటి వరకు బాగానే ఉంది. అయితే బీసీసీఐ తీసుకున్న ఓ నిర్ణయం ఇటు ఆటగాళ్లకు అటు జట్ల యాజమాన్యాలకు ఇంపితం కావడం లేదు. ఇంతకీ బీసీసీఐ తీసుకున్న ఆ బిగ్ డెసిషన్ ఏంటి..?ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు బీసీసీఐ కొత్త నిర్ణయం తీసుకుంది. ఆయా స్టేడియంలలో జరిగే మ్యాచ్‌లకు సంబంధించి పిచ్ స్వభావం మారకుండా ఉండేందుకు ఈ తాజా నిర్ణయం తీసుకుంది. సాధారణంగా మ్యాచ్‌కు ముందు ఆయా జట్లు గ్రౌండ్‌లో ప్రాక్టీస్ సెషన్స్ నిర్వహిస్తుంటాయి. అయితే ఇప్పుడు ఆ ప్రాక్టీస్ సెషన్స్‌కు సమయ పరిమితి విధిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఏ జట్టుకైనా సరే 7 ప్రాక్టీస్ సెషన్లకు మించి ఉండవని బీసీసీఐ తేల్చేసింది. ఈ మేరకు బీసీసీఐ ఒక ప్రకటన ద్వారా ఐపీఎల్ జట్టు యాజమాన్యాలకు తెలిపింది.ఐపీఎల్ టోర్నమెంటుకు ముందు ఆయా స్టేడియంలలో స్థానిక క్రికెట్ టోర్నమెంట్లు, లెజెండ్స్ లీగ్ లేదా సెలబ్రిటీ మ్యాచ్‌లను నిర్వహించకుండా నిషేధించాలనే మునుపటి ఆదే శాల ను అనుసరించి ఈ నిర్ణయం బీసీసీఐ తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

ఇక బీసీసీఐ విడుదల చేసిన ప్రెస్ నోట్ ప్రకారం ఫ్లడ్‌లైట్ వెలుతురులో మూడుగంటల పాటు ఏడు ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించొచ్చని పేర్కొంది. లైట్ల కింద ప్రాక్టీస్ మ్యాచ్ మూడున్నర గంటలు మించకూడదని ఇంతకు మించి కావాలంటే బీసీసీఐ అనుమతి ఆమోదం తప్పనిసరి అని నిబంధనల్లో వెల్లడించింది.

# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా




దుబాయ్ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇండియా ఫీల్డింగ్ చేయనుంది. టీమిండియా తొలి సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాను నేడు ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2.30 నిమిషాలకు ప్రారంభం కానుంది. ఆస్ట్రేలియాను సెమీస్‌లో ఓడిస్తే.. ఫైనల్‌లో సౌతాఫ్రికా లేదా న్యూజిలాండ్‌తో తలపడే అవకాశం ఉంది.కాగా భారత్ ఎటువంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగింది.. నలుగురు స్పిన్నర్ లో ఆసీస్ లు ఎదుర్కొనుంది.భారత్ రికార్డ్ ఘనం..గతంలో పలు ఐసీసీ ఈవెంట్స్‌లో ఆస్ట్రేలియాను నాకౌట్ మ్యాచ్‌లలో ఓడించిన ఘనమైన రికార్డ్ టీమిండియాకు ఉంది. కానీ, 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో మాత్రం రోహిత్ సేన ఆసీస్ చేతుల్లో ఓటమి పాలైంది. దానికి ప్రతీకారం తీర్చుకుంటూ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో కంగారులను ఓడించాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఛాంపి యన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్స్‌లో టీమిండియా అద్భుతమైన రికార్డు కలిగి ఉంది. గత 27 ఏళ్లుగా ఈ టోర్నీలో జరిగిన సెమీస్‌లో భారత జట్టుకు ఓటమి అనేదే లేదు. సెమీ ఫైనల్స్‌కు వెళ్లిన ప్రతీసారి గెలిచి సగర్వంగా ఫైనల్లో అడుగుపెట్టింది. 2000, 2002, 2013, 2017 సెమీ ఫైనల్లలో విజయాలు నమోదు చేసి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కాగా, భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్‌కు చేరుకోవడం ఇది ఆరోసారి. ఇంతకుముందు ఐదుసార్లు సెమీస్ ఆడిన టీమిండియా నాలుగు సార్లు విజేతగా నిలిచింది. 1998లో ఒకసారి మాత్రం వెస్టిండీస్ చేతిలో పరాజయం పాలైంది. చివరిసారిగా 2017లో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్ ఆడింది. బర్మింగ్‌హామ్‌లో బంగ్లాదేశ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. ఆ తర్వాత చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఫైనల్ ఆడింది. కానీ, ఫైనల్లో టీమిండియాకు భంగపాటు ఎదురైంది. దాంతో మూడో టైటిల్ చేజారింది. కాగా, మెన్ ఇన్ బ్లూ 2002, 2013 ఎడిషన్లలో విజేతగా నిలిచిన విషయం తెలిసిందే.

పిచ్ రిపోర్ట్ ..ఇక మ్యాచ్ జరిగే ఈరోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత 24 చుట్టూ ఉంటుందని అంచనా. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, కానీ, మ్యాచ్ సాగుతున్న కొద్ది స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని సమాచారం. కానీ, ఈ పిచ్‌పై 63 శాతం ఛేజింగ్ చేసిన జట్లు గెలుపొందాయి. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో సెకండ్ ఇన్నింగ్స్ అంత సులువుగా కనిపించడం లేదు. ఇదే విషయాన్ని న్యూజిలాండ్‌తో మ్యాచ్ తర్వాత కూడా రోహిత్ ప్రస్తావించాడు . ఇక టీమిండియా న్యూజిలాండ్‌పై ఆడిన జట్టుతోనే ఆసీస్‌పై కూడా బరిలోకి దిగింది. ఇద్దరు క్వాలిటీ స్పిన్నర్లు, ఒక పేసర్, ముగ్గురు ఆల్‌రౌండర్లతో భారత్ ఆడనుందిటీమిండియా ప్లేయింగ్ 11(అంచనా): రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమీ.ఆస్ట్రేలియా ప్లేయింగ్ 11(అంచనా): మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్(కెప్టెన్), మార్నస్ లబుషేన్, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్వెల్, బెన్ డ్వార్షియస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.

# వర్షం పడితే ఫైనల్ కు వెళ్లేదెవరు స్పిన్నర్లపై కొత్త ఫార్ములా




ఛాంపియన్స్ ట్రోఫీలో క్రికెట్ ఫ్యాన్స్ ఉత్కంఠగా నిరీక్షిస్తున్న మ్యాచ్ మరి కాసేపట్లో ప్రారంభం కానుంది. ఇండియా - ఆసీస్ మధ్య దుబాయ్ వేదికగా జరిగే సెమీ ఫైనల్ పైన భారీ అంచనాలు ఉన్నాయి. దుబాయ్ వాతావరణం తో పాటుగా పిచ్ కండీషన్ పైన ఆసక్తి పెరుగుతోంది. న్యూజీలాండ్ తో జరిగిన మ్యాచ్ లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగిన భారత్..ఆసీస్ తో ఎలాంటి ప్రయోగం చేస్తుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ పెంచుతున్న అంశం. ఇక, ఈ మ్యాచ్ కు సంబంధించి ఆసక్తి కర అంశాలు వెలుగు లోకి వస్తున్నాయి.తుది జట్టులో ఉండేదెవరుభారత్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు చేరుతుందా. ఈ రోజు జరిగే మ్యాచ్ లో ఆసీస్ పైన విజయం సాధించి ప్రపంచ కప్ ఫైనల్ ప్రతీకారం తీర్చుకుంటుందా అనేది క్రికెట్ ఫ్యాన్స్ వేచి చూస్తున్న విషయం. ఇప్పటికే దుబాయ్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఉన్న టీమిండియాను ఫేవరెట్‌గా భావిస్ తున్నా.. ఆసీస్ తో తల పడటం సులువైనది కాదు. ఆసీస్ కీలక ఆటగాళ్లు లేకపోయినా సెమీస్ దశ కు చేరుకుంది. ఇక, భారత్ నుంచి స్పిన్నర్ల పైనే భారీ అంచనాలు ఉన్నాయి. న్యూజీలాండ్ పైన విజయం అందించిన నలుగురు స్పిన్నర్లనే ఇక్కడా ప్రయోగిస్తారని భావిస్తున్నారు. సెమీ ఫైనల్ లో ఇప్పుడు అందరి చూపు వరుణ్ చక్రవర్తి పైనే ఉంది. షమీకు తోడుగా మరో సీమర్ గా ప్రస్తుతం హార్దిక్ పాండ్యా బౌలింగ్ చేస్తున్నారు.ముగ్గురే స్పిన్నర్లుఅయితే.. సెమీ ఫైనల్ కావటంతో షమీతో పాటుగా మరో పేస్ బౌలర్ అవసరమనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో, షమికి తోడు మరో స్పెషలిస్ట్ పేసర్‌గా హర్షిత్ లేదా హర్షదీప్ లో ఒకరికి ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. దీంతో, నలుగురు స్పిన్నర్లలో ఒకరిని డ్రాప్ చేయాల్సి వస్తే ఎవరిని పక్కన పెడతారనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్ మాత్రం ప్రమాదకరంగా కనిపిస్తోంది. ఆసీస్ బ్యాటర్ హెడ్ నుంచి భారత్ కు ఎప్పుడూ ప్రమాదమే. దీంతో, హెడ్ ను కంట్రోల్ చేసేందుకు కొత్త ప్లాన్ అవసరం. హెడ్ క్రీజులో నిలదొక్కుకుంటే నిలువరించే అవకాశాలు తక్కవే. ఇక.. స్మిత్, క్యారీ, మ్యాక్స్ వెల్ సైతం ఎలాంటి పరిస్థితుల్లో అయినా తమ టీం ను విజయం వైపు తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన బ్యాటర్లు.

వర్షం లేనట్లేఇక, మంగళవారం దుబాయ్‌లో వాతావరణం గురించి ఆందోళన నెలకొంది. మ్యాచ్ సమయంలో వర్షం పడే అవకాశం లేదని వాతావరణ శాఖ తేల్చి చెప్పింది. మ్యాచ్ మొదటి అర్ధభాగంలో ఉష్ణో గ్రత 30 డిగ్రీల సెల్సియస్ చుట్టూ ఉండవచ్చు.

సాయంత్రం తర్వాత 25 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చు. దుబాయ్‌లో వర్ష సూచన లేక పోవటం క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ గా మారింది. ఇక, టాస్ కీలకంగా మారుతోంది. దుబాయ్ లోని మూడు పిచ్ లు భిన్న స్వభావం కలిగి ఉన్నాయి. మ్యాచ్ జరిగే పిచ్ ఆధారంగా తుది జట్టు ఎంపిక ఉంటుందని రోహిత్ వెల్లడించారు. దీంతో, ఈ హెరాహోరీ మ్యాచ్ లో రోహిత్ సేన విజయం సాధించి ఫైనల్ కు వెళ్లటం ఖాయమనే ఫ్యాన్స్ అంచనాలు ఏ మేర నిజమవుతాయో చూడాలి.

# నాడు సర్ఫరాజ్.. నేడు రోహిత్.. గావస్కర్ మోడలింగ్



రెండు మూడేళ్ల కిందట.. దేశవాళీ సీజన్ లో యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ భారీగా పరుగులు సాధించాడు. కానీ, అతడిని టీమ్ ఇండియాకు మాత్రం ఎంపిక చేయలేదు.. కారణం ఏమిటా? అని ఆలోచిస్తే.. సర్ఫరాజ్ బరువు ఎక్కువగా ఉండడమేననే వ్యాఖ్యలు వినిపించాయి. ఇవి భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గావస్కర్ కు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. “మీకు స్లిమ్ పర్సనాలిటీలు కావాలంటే మోడలింగ్ కు వెళ్లండి.. క్రికెట్ కు ఎందుకు?” అని మండిపడ్డాడు.తాజాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ లావుగా ఉన్నాడని.. ఫిట్ నెస్ లేదని కాంగ్రెస్ జాతీయ ప్రతినిధి షమా మొహమ్మద్ పెట్టిన పోస్టు కూడా తీవ్ర వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. బీజేపీతో పాటు నేరుగా బీసీసీఐ కూడా స్పందించి షమా.. క్షమించరాని వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఇక సొంత పార్టీ కాంగ్రెస్ కూడా అండగా నిలవకపోయేసరికి షమా తన పోస్ట్ ను డిలీట్ కొట్టారు.ఇక తాజాగా గావస్కర్ సైతం తనదైన శైలిలో స్పందించారు. భారత క్రికెట్ బాగోగులే తప్ప.. ఇతర అంశాలు ఏవైనా సరే స్పందించని గావస్కర్ ఇప్పుడు షమా వ్యాఖలపై మాత్రం ఆగలేకపోయారు.అప్పట్లో సర్ఫరాజ్ ను వెనకేసు కొచ్చినట్లే.. ఇప్పుడు రోహిత్ ను సైతం గావస్కర్ సమర్థించారు. క్రికెట్ కు నాజూకు ఆకృతి ఒక్కటే అవసరం లేదని, నాణ్యమైన ఆట కావాలని పేర్కొన్నారు. స్లిమ్ గా ఉండేవాళ్లే కావాలనుకుంటే ఫ్యాషన్ షోలకు వెళ్లాలని చురకేశారు. క్రికెట్ లో బ్యాట్స్ మన్ పరుగులు చేయడమే కీలకమని.. మిగతావన్నీ ఆ తర్వాతేనని అన్నారు. తనను తాను ఉదాహరణగా చూపుకొంటూ.. పరుగ పందెంలో రెండు రౌండ్లు కూడా పరిగెత్తలేనని.. క్రీజులో పాతుకుపోయి బ్యాటింగ్ చేయమంటే రోజంతా ఆడతానని అన్నారు. కాబట్టి క్రికెట్‌లో నాజూకుతనానికి చోటే లేదని.. ఆటను ఎంత బాగా ఆడగలరనేదే ముఖ్యమని గావస్కర్ అన్నారు. సర్ఫరాజ్ కూడా ఇలానే చాలాసార్లు కొందరితో మాటలు పడ్డాడని.. న్యూజిలాండ్ పై టెస్టులో 150 పరుగుల భారీ సెంచరీ చేశాడని గుర్తుచేశారు. వరుసగా హాఫ్ సెంచరీలూ బాదాడని.. అలాంటప్పుడు సర్ఫరాజ్ శరీరం బరువుతో సమస్య ఏముంటుంది? అని మానసికంగా ఎంత బలంగా ఉన్నామనేది ముఖ్యం అని గావస్కర్ విశ్లేషించారు.కొసమెరుపు: ఈ వివాదానికి కారణమైన షమా మొహమ్మద్ చరిత్ర చాలానే ఉంది. విదేశీ క్రికెటర్లను అభిమానించేవారిని తాను ఇష్టపడనని గతంలో కోహ్లి చెప్పగా షమా.. విరుచుకుపడ్డారు.మరోవైపు తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టే క్రమంలో బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ నూ వివాదంలోకి లాగారు షమా. రైతుల ఆందోళనను హేళన చేస్తూ కంగన పెట్టిన పోస్ట్ ను ప్రశ్నిస్తూ, ఇప్పుడేమంటారు మన్ సుఖ్ మాండవీయ (కేంద్ర మంత్రి), కంగనా అంటూ మరో పోస్ట్ చేశారు.

# కళ్లన్నీ ఆమెపైనే .. క్రికెటర్ భార్య ప్యాంటు అతను వేసుకున్నాడని..!

సాధారణంగా అభిమానులు క్రికెట్ మ్యాచ్ చూడటానికి గ్రౌండ్‌కు వెళ్తుంటారు . కానీ ఇటీవల కాలంలో క్రికెట్ గురించి వివరించే యాంకర్స్‌ను కోసం కూడా అభిమానులు గ్రౌండ్‌కు వెళు తున్నారు.అలా క్రికెట్ అభిమానులను అలరించే వారిలో మయంతి లంగర్ కూడా ఒకరు.

మయంతి లంగర్...ఈ పేరు తెలియని ఇండియన్ క్రికెట్ అభిమాని ఉండరు. ముఖ్యంగా మయంతి లంగర్ కోసం గ్రౌండ్‌కు వెళ్లే వారు ఉన్నారని చెప్పడంలో ఎటువంటి అతిశేయోక్తి లేదు. క్రికెటర్లతో సమానంగా మయంతి లంగర్‌కు క్రేజ్ ఉంది.

మన దేశంలో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో... మయంతి లంగర్ కూడా అంతే ఫేమస్ అయింది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సమయంలో గ్రౌండ్‌లో తెగ సందడి చేస్తుంటుంది ఈ హాట్ యాంకర్. తన అందచందాలతో కుర్రాళ్ల మతిపోగొడుతుంటుంది. మయంతి కోసమే క్రికెట్ చూసేవాళ్లు కూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్ ప్రేమ వివాహం చేసుకుంది. గర్భవతి కావడంతో రెండు సీజన్స్‌లో ఆమె కనిపించలేదు.దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురైయ్యారు.కానీ 2023 సీజన్‌లో మయంతి లంగర్ తిరిగి గ్రౌండ్‌లో అడుగుపెట్టి అభిమానులను అలరించింది. తాజాగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ - 2025లో కూడా మయంతి సందడి చేశారు. టాస్‌కు ముందు వచ్చిన ఆమె తనదైనశైలిలో మ్యాచ్ గురించి ప్రజంటేషన్ ఇచ్చారు.అయితే మయంతి లంగర్ డ్రెస్సింగ్ స్టైల్‌పై నెటిజన్‌లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆమె ప్యాంటు వేసుకోవడం మర్చిపోయిందని కొందరు కామెంట్స్



చేస్తుంటే, ఆమె ప్యాంటు సునీల్ గవాస్కర్ వేసుకున్నారంటూ మరి కొందరు కామెంట్స్ పెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ చాలాకాలం తర్వాత మయంతి గ్రౌండ్‌లో కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మయంతి లంగర్ టీమిండియా ఆటగాడైన స్టువర్ట్ బెన్నీని 2012లో ప్రేమ వివాహం చేసుకున్నారు.తల్లి కావడంతో కొన్నాళ్లు యాంకరింగ్‌కు దూరంగా ఉన్న మయంతి, తిరిగి తన వృత్తిని కొనసాగిస్తున్నారు.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీ విషయానికి వస్తే..ఇండియాతో పాటు, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. టీమిండియాతో ఆస్ట్రేలియా తలపడుతుండగా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు పోటీ పడనున్నాయి.మంగళవారం జరుగుతున్న తొలి సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# థియేటర్లు తగలబడిపోతాయ్.. భారీ సెట్, 500 మంది డాన్సర్లతో ఎన్టీఆర్ హృతిక్ స్పెషల్ సాంగ్

చిత్ర పరిశ్రమలో తోపు డాన్సర్స్ అంటే గుర్తొచ్చే వారిలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఖచ్చితంగా ఉంటారు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 'వార్' సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తుండగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ ఏడాది ఆగస్టులో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని భావిస్తునారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ మూవీలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య అదిరిపోయే డ్యాన్స్ సీక్వెన్స్ కోసం ప్లాన్ చేస్తున్నారట. ఆ స్పెషల్ సాంగ్ కోసం భారీ సెట్ వేసి ఏకంగా 500 మంది డాన్సర్లను రంగంలోకి దించుతున్నట్టు టాక్ నడుస్తోంది. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాకు ప్రీతమ్ సంగీతం



అందిస్తుండగా.. ఈ సాంగ్‌ని బాస్కో మార్టిస్ కొరియోగ్రాఫ్ చేస్తున్నారని అనుకుంటున్నారు.తమకి తామే పోటీ అనేలా చెలరేగే ఈ ఇద్దరు డాన్సర్లు.. ఈసారి కలిసి డాన్స్ చేస్తే థియేటర్లు తగాలబడిపోవడం గ్యారంటీ అని.. ఆర్ఆర్ఆర్ లోని నాటు నాటు లానే ఈ సాంగ్ కూడా వండర్స్ క్రియేట్ చేస్తుందని అభిప్రాయపడుతున్నారు.

మరోవైపు ఈ సినిమా తారక్ బాలీవుడ్ డెబ్యూ చిత్రం కావడంలో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి తారక్ కి సంబంధించిన ఎలాంటి అప్డేట్ అనౌన్స్ చేయలేదు. కానీ రీసెంట్ గానే షూటింగ్ నుంచి తారక్ పిక్స్ లీక్ అయ్యి వారాల అయిన విషయం తెలిసిందే.ఇక సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు సంపాదించుకున్నారు జూనియర్ ఎన్టీఆర్. కొమురం భీమ్ పాత్రలో ఆయన నటనకు అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డ్ రావడంతో.. ఎన్టీఆర్ వరల్డ్ వైడ్ గా బాగా పాపులర్ అయ్యారు. రీసెంట్ గానే ఎన్టీఆర్ నటించిన దేవర చిత్రం రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. అలానే ఎన్టీఆర్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వార్ 2 తర్వాత దేవర 2, సమాచారం.

# క్రికెటర్ భార్యతో స్టార్ హీరో రొమాన్స్.. లిప్ లాక్‌తో రెచ్చిపోయి



రొమాన్స్, ఎఫైర్లు అనేవి ఈ రోజుల్లో సర్వసాధారణం. ఇక సినీ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.తెలుగుతో పోలిస్తే బాలీవుడ్‌లో ఇలాంటివి కాస్తా ఎక్కువుగా కనిపిస్తుంటాయి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. చాలామంది బాలీవుడ్ హీరోయిన్లు ఇండియన్ క్రికెటర్స్‌తో ప్రేమాయణం సాగించారు.అయితే ఒకప్పటి హీరోయిన్, రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీతో రొమాన్స్ చేసింది. ఇప్పుడు అదే హీరోయిన్ టీమిండియా ఆటగాడి భార్యగా మారింది.ఆమె మరెవరో కాదు గీతా బాస్రా. టీమిండియా ఆటగాడైన హర్భజన్ సింగ్‌ను గీతా బాస్రా వివాహం చేసుకుంది.గీతా బాస్రా బ్రిటిష్ మాజీ నటి.ఆమె 1984 మార్చి 13న ఇంగ్లాండ్‌లోని పోర్ట్స్‌మౌత్‌లో జన్మించింది. ఆమె బాలీవుడ్ చిత్రాలలో నటించింది.దిల్ దియా హై (2006),ది ట్రెయిన్ (2007),సెకండ్ హ్యాండ్ హస్బెండ్ (2015),జిలా ఘజియాబాద్(2013),మిస్టర్ జో బి. కార్వాల్లో(2014) వంటి సూపర్ హిట్ సినిమాల్లో గీతా బాస్రా నటించారు. ఆమె 2006 నుండి 2016 వరకు నటిగా పనిచేసింది. ఇదే సమయంలో బాలీవుడ్ రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీతో కూడా నటించింది.ఇమ్రాన్ హష్మీతో ముద్దు సన్నివేశాలు కూడా చేసింది.ఇమ్రాన్ హష్మీ ది ట్రెయిన్ సినిమాలో ఆమెతో ప్రేమాయణం సాగించాడు. ఆమె అతనితో కలిసి సంగ్ దిల్ దియా హై చిత్రంలో కూడా నటించింది. ఇదే సమయంలో టీమిండియా క్రికెటర్‌తో ప్రేమలో పడి అతన్ని వివాహం చేసుకుంది.టీమిండియా మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్‌ను గీతా బాస్రా వివాహం చేసుకుంది..గీతా బాస్రా- హర్భజన్ సింగ్‌లది ప్రేమ వివాహం. 2007లో టీం ఇండియా తొలి టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న సమయంలో గీతా బాస్రా హర్భజన్ సింగ్‌కు ప్రత్యేకంగా ఫోన్ చేసి అభినందించారు.దీంతో వీరి మధ్య స్నేహం ఏర్పడింది. గీతా బాస్రా కోసం హర్భజన్ సింగ్ మ్యాచ్ టికెట్లు పంపించడం వంటివి చూస్తుండేవారు. వీరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారడంతో ఈ జంట 2016లో వివాహం చేసుకున్నారు. ఆమెకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లి తర్వాత గీతా బాస్రా పూర్తిగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు.

# ఇదేందయ్యా ఇది.. కుక్క కోసం భార్యకు విడాకులు ఇచ్చిన స్టార్ యాక్టర్


వివాహ జీవితంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడం సహజమే. అయితే నేటి కాలంలో మాత్రం కారణం చిన్నదైనా కానీ విడపోవడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఇక సినిమా రంగంలో అయితే ఈ తంతు షరా మామూలే. ఇద్దరికీ సెట్ అవ్వట్లేదని ఇలా ఏదో ఒక కారణం చెబుతూ సెలబ్రిటీలు విడిపోవడం మనం చూస్తూనే ఉన్నాం. కానీ ఓ ప్రముఖ నటుడు మాత్రం తన భార్యకు విడాకులు ఇచ్చి న కారణం తెలిస్తే ఇదేందయ్యా ఇది అని ఖచ్చితంగా షాక్ అవ్వడం పక్కా.ప్రముఖ బాలీవుడ్ నటుడు అరుణోదయ్ సింగ్ ప్రేక్షకులకు సుపరిచితుడే. 2009లో 'సికిందర్' మూవీతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి.. ఆ తర్వాత యే సాలి జిందగీ చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అలానే జిస్మ్ 2, మై తేరా హీరో, మిస్టర్.ఎక్స్, మోహెంజో దారో, బ్లాక్‌మెయిల్ వంటి సినిమాల్లో నటించారు. ఇక అఫ్రాన్ వెబ్ సిరీస్‌లో అతని నటనకు ప్రశంసలు దక్కాయి. కెరీర్ పరంగా వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ నటుడు పర్సనల్ లైఫ్ మ్యాటర్ తో మాత్రం హాట్ టాపిక్ గా



మారాడు." బ్లౌజ్ ఉన్నా లేనట్టే.. ఆ పార్ట్ మొత్తం బయటపెట్టిందిగా..!"అరుణోదయ్ సింగ్.. కెనడియన్ అమ్మాయి లీ ఎల్టన్‌ను ప్రేమించి పెద్దల అంగీకారంతో 2016 డిసెంబర్ 13న గ్రాండ్‌గా పెళ్లి చేసుకున్నారు. అయితే అరుణోదయ్‌కి కుక్కలంటే చాలా ఇష్టం. ఇంట్లో చాలా పెంపుడు కుక్కలు ఉండేవి. కానీ వాటి అరుపులు, గోల లీ ఎల్టన్‌కు చిరాకు తెప్పించాయి. ఈ విషయంలో ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవలు జరిగాయట. చివరికి ఆ గొడవలు బంధం తెగే వరకు లాగారు. దీంతో విడాకులు తీసుకోవడమే మంచిదని ఇద్దరూ నిర్ణయించుకుని విడిపోయారట. డివోర్స్ తీసుకుని ఆరేళ్లు గడుస్తున్నా.. కుక్కలంటే మాత్రం ఇప్పటికీ అంతే ప్రేమ ఉందని చెబుతున్నారు.దీంతో కుక్కల కారణంగా విడిపోవడం ఏంటని బీ టౌన్ లో చర్చ జరుగుతోంది. మరోవైపు అరుణోదయ్ కుటుంబం గురించి చెప్పాలంటే.. ఆయన తాత అర్జున్ సింగ్.. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. తండ్రి అజయ్ సింగ్ మధ్యప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

అయితే రాజకీయ కుటుంబంలో పుట్టినా అరుణోదయ్ మాత్రం యాక్టింగ్‌పై ఇంట్రస్ట్ పెంచుకొని నటుడు కావడం గమనార్హం.

# నాని మూవీ 'ది ప్యారడైజ్' గ్లింప్స్ చూశారా?.. తగలబడిపోతున్న యూట్యూబ్




మనకున్న సహజమైన నటుల్లో నాని ఒకరు. అందుకే ఆయనకు నేచురల్ స్టార అనే బిరుదును ఇచ్చేశారు. మన పక్కింటి కుర్రాడులా అనిపిస్తాడు. ఆయన నటన కూడా అంతే ఉంటుంది. సినీ పరిశ్రమలోకి ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా ప్రవేశించి, బాపు, కృష్ణవంశీ,ఇతర దర్శకుల వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి తర్వాత హీరోగా మారారు. చిన్న చిన్నగా మొదలుపెట్టి ఈరోజ టైర్ 2 హీరోల్లో నెంబర్ వన్ అయ్యారు. అతి త్వరలోనే ఆయన స్టార్ హీరోగా మారబోతున్నారని తాజాగా విడుదలైన 'ది గ్లింప్స్' టీజర్ చూస్తే అర్థమవుతోంది.ఎంత క్రూరంగా ఉన్నాడోతనకు మొదటిసారి రూ.100 కోట్ల సినిమా అందించిన శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలోనే ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నారు. సికింద్రాబాద్ నేపథ్యంలో కథ సాగుతుంది. ప్రస్తుతం ఈ గ్లింప్స్ విడుదలైన తర్వాత సోషల్ మీడియాతోపాటు యూట్యూబ్ కూడా తగలబడిపోతోంది. ఎందుకంటే నానిని పరిచయం చేసిన విధానం అలా ఉంది. పెత్తందారులు అణిచివేస్తే, ఆ అణగదొక్కబడినవారిలో నుంచి వచ్చే నాయకుడు ఎంత క్రూరంగా శ్రీకాంత్ చూపించబోతున్నాడు.

# జీవీ ప్రకాశ్, దివ్యభారతి సమ్ థింగ్ సమ్ థింగ్



జీవీ ప్రకాష్ కుమార్. నిత్యం హెడ్ లైన్స్ లో నిలుస్తున్నాడు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా బిజీగా సాగుతూనే... మరోవైపు హీరోగా వరుస సినిమాలు చేస్తున్నాడు. ఖాళీ లేనంత బిజీ షెడ్యూల్ లో కూడా వరుసగా వార్తల్లో నిలుస్తున్నాడు ఈ యంగ్ హీరో. అంతేకాదు.... సినిమాలతోనే కాదు లవ్ మ్యాటర్ తోనూ తెగ ఫేమస్ అవుతున్నాడు. ఏ ముహూర్తాన గత యేడాది విడాకుల ప్రకటన చేశాడో... అప్పటి నుంచి నెటిజన్ల ఫోకస్ అతగాడిపై పడింది. తను ఏం చేస్తున్నా..లెన్స్ వేసి మరీ వెతుకున్నారు.

'రాబిన్ హుడ్' మ్యూజిక్ అందించిన జీవీ ప్రకాష్ హీరోగా నటించిన 'కింగ్స్టన్' ఆడియెన్స్ ముందుకు రానుంది. ఇప్పటి వరకు హీరోగా పలు సినిమాలు చేస్తున్నప్పటికీ గ్రాండ్ సక్సెస్ ను రుచి చూడలేకపోతున్నాడు జీవీ ప్రకాశ్. 'కింగ్ స్టన్' అతనికి నటుడిగా 25వ చిత్రం. దీంతో ఎలాగైనా సాలిడ్ హిట్ ను కొట్టాలని ఫిక్స్ అయ్యాడు. అందులో భాగంగా ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచి మీడియా ఇంటరాక్షన్ లో యాక్టివ్ గా ఉంటున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో తనపై వస్తున్న రూమర్లకు చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు.'కింగ్ స్టన్'లో హీరోయిన్ గా దివ్యభారతి నటిస్తోంది. దివ్యభారతి తొలి చిత్రం లో కూడా జీవీ ప్రకాశ్ హీరో. అప్పటి నుంచే ఆమెకు జీవీ ప్రకాశ్ కు మధ్య సమ్ థింగ్ సమ్ థింగ్ నడుస్తోందని... వార్తలు వినవచ్చాయి. దివ్య భారతితో పీకల్లోతు ప్రేమలో ఉండటం వల్లే జీవీ.. తన భార్య, సింగర్ సైంధవికి విడాకులు ఇచ్చినట్లు తమిళ మీడియాలో పలు వార్తలు హల్ చల్ చేశాయి. గతంలో ఓ ఇంటర్వ్యూలో దివ్య భారతి దీనిపై క్లారిటీ ఇచ్చినప్పటికీ పుకార్లు మాత్రం ఆగ లేదు. తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదని... కలిసి నటిస్తే... ప్రేమ ఉందని అర్థం కాదని క్లారిటీ ఇచ్చినా కొట్టిపారేశారు నెటిజన్లు.తాజాగా కింగ్ స్టన్ ప్రమోషన్స్ లోనూ దివ్యభారతి గురించి జీవీ ప్రకాశ్ ను మీడియా ప్రశ్నించగా... సమాధానం చెప్పకుండా దాటవేయడంతో కొత్త అనుమానాలకు తెరతీసినట్లు అయింది. తమ మధ్య ఎలాంటి ప్రేమాయణం లేదని జీవీ చెప్పి ఉంటే పుకార్లకు చెక్ పడేది. కానీ... అన్సర్ చెప్పకుండా తప్పించుకోవడంతో ఇద్దరి మధ్య లవ్ మ్యాటర్ నడుస్తూనే ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. విశేషం ఏమంటే... 2021లో జీవీ ప్రకాశ్ హీరోగా నటించిన 'బ్యాచిలర్' చిత్రంతోనే హీరోయిన్ గా పరిచయం అయిన దివ్యభారతి ఆ తర్వాత ఇప్పుడు 'కింగ్ స్టన్' ద్వారానే మరోసారి అదృష్టం పరీక్షించుకుంటోంది. అన్నట్టు తెలుగులోనూ సుడిగాలి సుధీర్ 'గోట్' మూవీలో ఈ అమ్మడు నటిస్తోంది. మరి ఆ సినిమా విడుదల సమయంలో అయినా... తన లవ్ మేటర్ పై దివ్య భారతి క్లారిటీ ఇస్తుందేమో చూద్దాం.

# దర్శకుడు సందీప్‌పై కామెంట్స్.. సమాధానం ఏంటంటే..



టాలీవుడ్, బాలీవుడ్‌లలో తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సినిమా ఇండస్ట్రీలో హీరోలకు ప్రాధాన్యం ఉంటుందని కామెంట్స్ వినిపిస్తుంటాయి. 'యానిమల్' స్త్రీని తక్కువ చేసి చూపించారని కొందరు సినీ ప్రముఖులు దర్శకుడిపై అసహనం వ్యక్తం చేసిని విషయం తెలిసిందే. తాజాగా వీటిపై ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన స్పందించారు. తనపై, తన చిత్రాలపై వచ్చిన కామెంట్ల గురించి మాట్లాడారు. 'మీరు పాటలు లేకుండా సినిమా తీస్తారా? లేదంటే హీరో లేకుండా తీస్తారా?. రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోండి' అనే ప్రశ్న ఎదురుకాగా, సందీప్ జవాబిచ్చారు. "హీరో లేకుండా సినిమా తీయాలనేది ఆలోచన. ఒకవేళ అలాంటి సినిమా తీస్తే నా చిత్రాలను విమర్శించిన మహిళలు దాన్ని కూడా ఇష్టపడరు. కావాలంటే ఈ విషయాన్ని నేను రాసిస్తాను. 4, 5 సంవత్సరాల్లో నేను హీరో లేకుండా సినిమా తీస్తాను. ఇప్పుడు విమర్శిస్తున్న వారంతా '5 ఏళ్ల క్రితం సందీప్ చెప్పింది. చేసి చూపించాడు' అని మాట్లాడుకుంటారు" అని అన్నారు.గత ఏడాది యానిమల్‌తో హిట్ అందుకున్న సందీప్ వంగా ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్' పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా కలెక్షన్ల గురించి మాట్లాడుతూ.. దీని రికార్డులు బాహుబలిని దాటాలని లేదన్నారు. రూ.2000 కోట్లు అనేది చాలా పెద్ద విషయం. ఇదైతే మంచి సినిమా అవుతుంది. ఎంత వసూళ్లు సాధిస్తుందనేవి ప్రేక్షకుల చేతుల్లో ఉంటుంది" అన్నారు.

# మరోసారి నోరు జారిన చిరంజీవి!



మెగాస్టార్ చిరంజీవి మరోసారి నోరుజారి చిక్కుల్లో పడ్డారు. రాజకీయాలు వదిలిపెట్టి తిరిగి సినిమా రంగంలోకి రెండోసారి అడుగుపెట్టిన తర్వాత ఆయన గ్రహబలం బాగున్నట్లు లేదు. తరుచుగా విమర్శలపాలవుతున్నారు. సినీ, రాజకీయ విమర్శకుల చేతికి చిక్కుతున్నారు. సినిమా వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న చిరంజీవి ఆయా సందర్భాల్లో చేస్తున్న వ్యాఖ్యలు ఆయనకు చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. అంతేకాదు.. ఆయన్ను ఆత్మరక్షణ ధోరణిలోకి నెట్టేస్తున్నాయి. తమ హీరో ఎందుకు ఇలా మాట్లాడుతున్నాడా? అంటూ మెగా అభిమానులు కలవరపడుతున్నారు. ఇటీవలే బ్రహ్మానందం సినిమా వేడుకల్లో పాల్గొన్న చిరంజీవి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి.తన ఆశయాలు పవన్ కల్యాణ్ తీరుస్తాడుతాజాగా ఓ సినిమా వేడుకలో పాల్గొన్న చిరు జై జనసేన అన్నారు. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ట్రోల్ చేస్తున్నారు. రాజకీయాలకు దూరం అని చెప్పిన చిరంజీవి ఇప్పుడు తమ్ముడి పార్టీకి మద్దతు పలకడం ఏమిటని, కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జై జనసేన అనడం ఏమిటంటూ వైసీపీ తీవ్ర విమర్శల దాడిచేస్తోంది. బీజేపీకి చిరు దగ్గరవుతున్నారని, ఆయనకు రాజ్యసభ సభ్యత్వంతోపాటు కేంద్ర మంత్రి పదవి సిద్ధంగా ఉందంటూ వార్తలు వస్తే చిరు వాటిని ఖండించారు. తాను రాజకీయాలకు పూర్తిగా దూరమని, సినిమాలకే తన జీవితాన్ని అంకితం చేస్తానని, రాజకీయంగా తనకున్న ఆలోచనలు, ఆశయాలు తన చెప్పారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861